


మధ్య తరగతికి ఫ్లాట్‌ల నిర్మాణం

వీఎంఆర్‌డీఏ అభిప్రాయ సేకరణ

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): నగరంలో మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో అపార్ట్‌మెంట్లు (ఫ్లాట్లు) నిర్మించాలని వీఎంఆర్‌డీఏ భావిస్తోంది. ఎంత విస్తీర్ణంలో ఫ్లాటు అయితే బాగుంటుందో సలహాలు, సూచనలు ఇవ్వాలని చైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ ప్రజలను కోరుతున్నారు. ఇవి పూర్తిగా ఎంఐజీ (మధ్య తరగతి ఆదాయ వర్గం) కోసమేనని, అన్నిరకాల సదుపాయాలతో గృహ సముదాయాలు నిర్మిస్తామని, అభిరుచులు, ఆసక్తులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి (వీఎంఆర్డీఏకు చెందిన పర్యాటక ప్రాంతాలు, పార్కులు ఏర్పాటు చేస్తారు) తెలపాలని కోరారు.

నాడు రోజు కూలీలు..
నేడు ఇంజనీర్లు

తప్పుడు సర్టిఫికెట్లతో కొంతమంది కొలువు

- సింహాచలం, కనకమహాలక్ష్మి దేవాలయాల్లో వారిదే హవా
- మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేయకుండా పనులు
- సెప్టిక్ ట్యాంకు పనుల్లోనూ కక్కుర్తి
- రూ.కోట్లలో చందనోత్సవం ఖర్చు
- ఏ సంవత్సరం కూడా బయటకు వెల్లడించని అధికారులు
- లోతుగా దర్యాప్తు చేస్తే వెలుగులోకి మరిన్ని అక్రమాలు



సింహగిరిపై గోడ కూలిన ప్రాంతం (ఫైల్ ఫొటో)

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుంది' అన్న చందంగా ఒకప్పుడు దేవాలయాల్లో రోజువారీ కూలీలుగా పనిచేసిన వారంతా ఇప్పుడు ఇంజనీర్లు అయిపోయి నగరంలో కీలక పోస్టుల్లో కొనసాగుతున్నారు. అందులో కొందరు తప్పుడు సర్టిఫికెట్లు పెట్టి పదోన్నతులు పొందేసి ఈఈలు, డీఈలుగా వ్యవహరిస్తున్నారు. డ్రాయింగ్ అంటే తెలియకున్నా, రోజువారీ పనులను మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేయకున్నా వారి ఆటలు సాగిపోతూ వచ్చాయి. సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు మరణించడంతో ఇప్పుడు వారి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

మూడు దశాబ్దాల క్రితం సింహాచలం దేవస్థానంలో ఎన్ఎంఆర్ (నామినల్ మస్టర్ రోల్) అంటే 'రోజువారీ కూలి' పనిచేసేవారు ఎక్కువ మంది ఉండేవారు. రాజకీయ నాయకుల సిఫారసులతో వారిని పనుల్లోకి తీసుకునేవారు. అలా ఎన్ఎంఆర్‌లుగా చేరిన వారిలో కొందరు ఇప్పుడు ఇంజనీరింగ్ విభాగంలో అధికారులుగా చెలామణీ అవుతున్నారు. కనకమహాలక్ష్మి దేవస్థానంలోను ఇలాంటివారు ఉన్నారు. వారిలో కొందరు ఉద్యోగం చేస్తూ ప్రైవేటుగా చదువుకొని ఆ సర్టిఫికెట్లు సమర్పించి ఇంజనీరింగ్ విభాగాల్లో చేరగా, మరికొందరు తప్పుడు సర్టిఫికెట్లు పెట్టి ఇంజనీర్లు అయిపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో క్లీనర్‌గా చేరినవారు కూడా ఇంజనీర్లు అయిపోయారు. వారిలో కొందరికి సాంకేతిక పరిజ్ఞానం ఉండగా, మరికొందరికి ఏమీ తెలియదు. ఇంజనీరింగ్ పనులు చేసేటప్పుడు ప్రతి పనిని ఏ రోజు ఎంత పూర్తిచేశారో కొలతలు వేసి మెజర్‌మెంట్ బుక్ (ఎం.బుక్)లో నమోదుచేయాలి. సింహగిరిపై గోడ కూలిన ఘటనకు సంబంధించి విచారణ నిర్వహించిన త్రిసభ్య కమిటీ అక్కడ ఎం.బుక్ నిర్వహించడం లేదని గుర్తించింది. కేంద్ర ప్రభుత్వం 'ప్రసాద్' పథకం కింద ఇచ్చిన రూ.54 కోట్లతో చేపట్టిన పనులకు నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తే..ఆ పనులు ఎంతవరకు వచ్చాయో తెలుసుకునే ఎం.బుక్‌ను దేవాలయ ఇంజనీరింగ్ అధికారులు నిర్వహించకపోవడం వారి లెక్కలేనితనానికి అద్దం పడుతోంది.

సెప్టిక్ ట్యాంక్ పనుల్లో అవినీతి

ఇటీవల కొండపై కేశ ఖండనశాల వద్ద సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి మురుగు బయటకు వస్తుంటే భక్తులు ఫిర్యాదు చేశారు. దాంతో సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయించాలని ఇన్‌చార్జి ఈఓ సుబ్బారావు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వారు సుమారు 15 ట్యాంకర్లతో మురుగును బయటకు తీసి తరలించారు. బిల్లు కోసం 90 ట్యాంకర్ల మురుగు బయటకు తీసి తరలించినట్టు రాశారు. దీనిపై అప్పటికే ఈఓకు కొంత సమాచారం ఉండడంతో బిల్లును నిలిపివేశారు. విచారణ పూర్తయ్యాక

... మిగతా 6వ పేజీలో

12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లాలో హాజరుకానున్న విద్యార్థులు 39,992 మంది 66 కేంద్రాల్లో నిర్వహణ
- మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పర్యవేక్షణ
- ఆర్ఐవో బి.మురళీధర్

మద్దిలపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 12 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి.పరీక్షలకు 39,992 మంది హాజరుకానున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 32,780 మంది, ద్వితీయ సంవత్సరం 7,212 ఉన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తారు. ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం 66 కేంద్రాలు, ద్వితీయ సంవత్సరానికి 15 కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు సమస్యలు ఏమైనా ఉంటే ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ అధికారులను 0891-2567561 నంబరులో సంప్రతించవచ్చు.

నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ...

సప్లిమెంటరీ పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని ఆర్ఐవో బి.మురళీధర్ తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామని, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్స్‌తో సిటింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తాయన్నారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫోన్లు తీసుకువెళితే చర్యలు తీసుకుంటామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లకు మాత్రమే కీప్యాడ్ ఫోన్ అనుమతిస్తామన్నారు. కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ దుకాణాలు తెరవకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

ఆర్ఈసీఎస్ ఉద్యోగుల జీతాల పెంపునకు

సంస్థపై నెలకు రూ.50 లక్షల భారం

రూ.3 కోట్ల డీల్!?

- బకాయిలు చెల్లిస్తే అదనంగా మరో రూ.20 కోట్లు
- సహకార శాఖ కమిషనర్ ఆమోదం లేకుండా పీఆర్‌సీ వర్తింపజేయాలని నిర్ణయం



ఆర్ఈసీఎస్ కార్యాలయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థ (ఆర్ఈసీఎస్) ఉద్యోగులకు పే రివిజన్ కమిషన్-2022 జీతాలు వర్తింపజేయడానికి మూడు కోట్ల రూపాయలకు డీల్ కుదిరిందని విశ్వసనీయ సమాచారం. ఇందులో స్థానిక నాయకులు వారి వాటా తీసుకొని, మిగిలిన మొత్తం జిల్లా, ఈపీడీసీఎల్ అధికారులకు ఇచ్చేలా ఒప్పందం జరిగిందని చెబుతున్నారు. ఈ నిర్ణయం అమలు చేయడం వల్ల అనకాపల్లి ఆర్ఈసీఎస్‌పై నెలకు రూ.50 లక్షల భారం పడుతుంది. 2022 నుంచి పెరిగిన జీతాల బకాయిలు ఇస్తే మరో రూ.20 కోట్లు ఖజానా నుంచి చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగులు తమకు పెరిగిన ఆరు నెలల జీతం వదులుకోవడానికి సిద్ధపడి ఈ ఒప్పందం చేసుకున్నారని తెలిసింది.

ఆర్ఈసీఎస్‌లో ఉద్యోగుల నియామకానికి ఎటువంటి నియమ నిబంధనలు పాటించడం లేదు. రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి చెందిన వారిని ఉద్యోగులుగా తీసుకుంటున్నారు. ఈపీడీసీఎల్ విద్యుత్‌ను యూనిట్ రూ.1.50 చొప్పున సరఫరా చేస్తోంది. దానిని సొసైటీ ఐదు రూపాయల చొప్పున అమ్మి ఆ లాభాలను సొసైటీ ఖాతాలో వేసి, జీతాలు, ఖర్చులు కింద చూపించి లాభపడుతోంది. ఇలా కొన్ని దశాబ్దాలుగా నడుస్తోంది. వీరు నిధులను దుర్వినియోగం చేస్తున్నారని గుర్తించి ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కఠిన చర్యలు చేపట్టింది. ప్రభుత్వం కూడా ఈ సొసైటీల కొనసాగింపునకు రెన్యువల్ చేయకుండా ఆపేసింది. ఈ నేపథ్యంలో అనకాపల్లి సొసైటీని ఈపీడీసీఎల్‌కు అప్పగించారు.

సొసైటీలో శాశ్వత ఉద్యోగులు 120 మంది, కాంట్రాక్టు పే వర్కర్లు (తాత్కాలికం) 492 మంది ఉన్నారు. అవసరాలకు మించి ఉద్యోగులను నియమించారని విద్యుత్ నియంత్రణ మండలి ఇంతకు ముందే గుర్తించింది. ఇప్పుడు ఈపీడీసీఎల్ అధికారులు 120 మందికే పీఆర్‌సీ అమలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పీఆర్‌సీ వర్తిసుంది. సొసైటీకి వర్తించదు. ఆ ఉద్యోగులను ఈపీడీసీఎల్ విలీనం కూడా చేసుకోలేదు. అయినా అనకాపల్లి జిల్లా ఎస్ఈ సిఫారసు చేశారని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం పెరిగిన జీతాలు ఇచ్చేసింది. ఇక్కడ అత్యంత కీలకమైన అధికారి ఒకరు ఉన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్. ఆమె ఆర్ఈసీఎస్‌కు పర్సన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. సొసైటీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా ఆమె ఆమోదించాలి. అలాగే ఎస్ఈ ఇన్‌చార్జి ఎండీగా వ్యవహరిస్తున్నారు. ఆయన కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. గతంలో ఎండీ అక్రమాలకు పాల్పడినందునే ఆయన్ను సస్పెండ్ చేశారు. గతంలో సొసైటీ పాలకమండలి పీఆర్‌సీకి ఏ విధంగా తీర్మానం చేసేదో అలాగే తామూ చేసి జీతాలు పెంచామని ఆ జిల్లా అధికారులు చెబుతున్నారు. పాలక మండలి ఇప్పుడు లేదు. ఇవి ఆర్థిక వ్యవహారాలు. ప్రభుత్వ ఆమోదం ఉండాలి. ఒకవేళ పీఆర్‌సీ ఇవ్వాలనుకుంటే సహకార శాఖ

... మిగతా 6వ పేజీలో

ప్రాణాలు తీస్తున్న వివాహేతర సంబంధాలు



పచ్చని కాపురాల్లో చిచ్చు

- స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులోకి వచ్చాక ఎక్కడెక్కడ వారితోనే పరిచయాలు
- భాగస్వాములను వదిలించుకునేందుకు ప్రియుడు/ప్రియురాలితో కలిసి అఘాయిత్యం
- నగరంలో ఇటీవల కాలంలో పెరుగుతున్న హత్యలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వివాహేతర సంబంధాలు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. పచ్చటి సంసారాల్లో చిచ్చు రేపుతున్నాయి. భాగస్వామ్యుల్లో ఏ ఒక్కరు దారితప్పినా ఆ కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి. ఇటీవల కాలంలో వివాహేతర సంబంధాల కారణంగా నగరంలో హత్యలు పెరిగిపోతుండడడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

పరాయి వ్యక్తులతో మాట్లాడినప్పుడు మొదట్లో ఎలాంటి ఆలోచనలు ఉండనప్పటికీ, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా నిరంతరం టచ్‌లో ఉండడం వల్ల చనువు పెరిగి, సాన్నిహిత్యం ఏర్పడుతోంది. అదే వివాహేతర సంబంధాలకు దారితీస్తోంది. ఈ క్రమంలో కొందరు తమ జీవిత భాగస్వామిని అడ్డుతొలగించుకోవడానికి వెనుకాడడం లేదు. ఇటీవల కూర్మన్నపాలెంలో జరిగిన దంపతుల హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అలాగే మారికవలస రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న మహిళ అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అతనికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయి. తనతో ఎక్కువ సమయం గడపాలంటూ అతనిపై మహిళ ఒత్తిడి చేసేది. దీంతో ఆమెను అడ్డుతొలగించుకునేందుకు సరదాగా గడుపుదామంటూ బయటకు తీసుకువెళ్లి కత్తితో గొంతుకోసి హత్యచేసి, ఆపై మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టేశాడు. కొద్దిరోజుల కిందట బోయపాలెంలో నివాసం ఉంటున్న ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ భార్య అదే ప్రాంతానికి చెందిన యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. తమ సంబంధానికి భర్త అడ్డువస్తున్నాడనే ఉద్దేశంతో ప్రియుడితో కలిసి అతడిని చంపేసింది. మృతదేహాన్ని వారిద్దరే ద్విచక్ర వాహనంపై తీసుకు వెళ్లి మారికవలస సమీపంలో పడేశారు. అనంతరం రెండు రోజుల తర్వాత మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చేశారు. అదేవిధంగా కొద్దిరోజుల కిందట భీమిలికి చెందిన టైల్స్ కాంట్రాక్టర్ భార్య తన చిన్ననాటి స్నేహితుడైన విశాలాక్షినగర్‌కు చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఎంవీపీ కాలనీలోని సీబీఐ కార్యాలయంలో అటెండర్‌గా ఉద్యోగం వచ్చిందని భర్తను నమ్మించి, తన చిన్ననాటి స్నేహితుడితో విశాలాక్షినగర్‌లో గడిపి తిరిగి ఇంటికి వెళ్లే ది. భార్యపై అనుమానం వచ్చి నిలదీయడంతో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక మహిళతో విభే దాలు తలెత్తడంతో రుషి

... మిగతా 6వ పేజీలో

ముగింపు ఎప్పుడూ విషాదమే...



వివాహేతర సంబంధాల ముగింపు ఎప్పుడైనా విషాదమే అనే విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి. గతంలో పరాయి వ్యక్తులు ఎదురుపడితే నేరుగా ముఖం చూసి మాట్లాడడానికి భయపడే పరిస్థితి. ఇప్పుడు అలాంటి భయం కనిపించడం లేదు. మారిన పరిస్థితులు కారణంగా వివాహేతర సంబంధం తప్పుకాదనే భావన చాలామందిలో కనిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే తాము తప్పుచేసినా, తమ భాగస్వామి మాత్రం తప్పు చేయకూడదనే దంపతులు కోరుకుంటున్నారు. గతంలో మహిళా పోలీస్ స్టేషన్‌కు అనుబంధంగా ఇలాంటి కేసులను కౌన్సెలింగ్ చేసినప్పుడు ప్రతిరోజూ 12 నుంచి 15 కేసులు వివాహేతర సంబంధాలకు సంబంధించినవే ఉండేవి. వివాహేతర సంబంధం మోజులో ఉన్నప్పుడు తాము చేసేది తప్పుగా వారికి కనిపించదు. పైగా తప్పు అని చెప్పేవారిపైనా, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించేవారిపైనా పట్టలేనంత కక్షతో రగిలిపోతుంటారు. ఈ క్రమంలోనే ఎంతటి దుశ్చర్యకైనా దిగుతున్నారు. ఇలాంటి పోకడల కారణంగా వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఎదురయ్యే పరిణామాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడం ద్వారా మాత్రమే వివాహేతర సంబంధాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యపడుతుంది.

\- కె.కనకమహాలక్ష్మి, కౌన్సిలర్, ఏయూ ఉమెన్స్ స్టడీ డిపార్ట్‌మెంట్



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు


రైల్వే స్టేషన్‌లో తూనికలు, కొలతల శాఖ అధికారుల తనిఖీలు

- ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయిస్తున్న 13 దుకాణాలపై కేసులు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): తూనికలు, కొలతల శాఖ అధికారులు మంగళవారం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. డిప్యూటీ కంట్రోలర్ కె.థామస్ రవికుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కంట్రోలర్లు పీడీవీ అప్పలరాజు, ఎస్ఎం రాధా కృష్ణ, బి.రామచంద్రయ్య, పి.చిన్నమ్మ, ఇతర సిబ్బంది ప్లాట్‌ఫారాలపై ఉన్న దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. కూల్ డ్రింక్స్, బిస్కెట్ ప్యాకెట్లపై ఐదు నుంచి పది రూపాయలు అదనంగా వసూలుచేస్తున్న 13 దుకాణాలపై కేసులు నమోదుచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కంట్రోలర్ రవికుమార్ మాట్లాడుతూ వినియోగదారులు ప్యాకేజీపై ముద్రించిన ధర మాత్రమే చెల్లించాన్నారు. అదనంగా అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు సాగిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్లు వి.రామారావు, ఎస్.ఉమాసుందరి, డి.అనురాధ ఉన్నారు.

విషం చిమ్మిన రాత్రికి ఐదేళ్లు

- వెన్నాడే చేదు జ్ఞాపకం ఎల్జీ పాలిమర్స్
- విషవాయువు లీకై నాడు 15 మంది మృతి
- అస్వస్థతకు గురైన వందలాది మంది..
- అందరికీ అందని పరిహారం
- కార్యరూపం దాల్చని ఆస్పత్రి నిర్మాణం ప్రకటన
- వైద్య నిపుణుల నివేదికలు బుట్టదాఖలు



ఎల్‌జీ పాలిమర్స్ పరిశ్రమలోని ట్యాంకుల నుంచి వెలువడుతున్న వాయువులు (ఫైల్ ఫొటో)

గోపాలపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి):

ఐదేళ్ల క్రితం ఇదే రోజున (2020 మే 7) నగరంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది. గోపాలపట్నం సమీపానున్న ఎల్జీ పాలిమర్స్ నుంచి స్టైరిన్ అనే వాయువు లీకై 15 మంది (అదేరోజు 12 మంది, ఆ తరువాత ముగ్గురు) మృతిచెందారు. వందలాది మంది ఆస్పత్రి పాలయ్యారు. వేలాది మంది ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇళ్లు వదిలి పరుగులు తీశారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని మూడు రోజులపాటు నగరవాసులకు కంటి మీద కునుకు లేదు. ఐదేళ్లైనా నేటికీ ఆ దుర్ఘటన గుర్తొస్తే వెంకటాపురంతో పాటు ఫ్యాక్టరీ సమీపానున్న నందమూరి నగర్, వెంకటాద్రి గార్డెన్స్, జనతా కాలనీ, పద్మనాభ నగర్, ఎస్సీ, బీసీ కాలనీలు, కంపరపాలెం కాలనీల ప్రజలు భయకంపితులు అవుతుంటారు.

నేటికీ అందని పరిహారం

విషవాయువు కారణంగా మృతిచెందిన వారికి రూ.కోటి చొప్పున, ఇబ్బందిపడిన సుమారు 20 వేల మందికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అయితే ప్రమాదం జరిగినరోజు మృతిచెందిన 12 మందికి రూ.కోటి చొప్పున పరిహారం అందినా, ఆ తరువాత వారం వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి సంబంధించి సాయం అందలేదు. అలాగే వెంకటాపురం గ్రామానికి చెందిన 180 మందికి నేటికీ రూ.10 వేల పరిహారం అందలేదు.

నివేదికలు బుట్టదాఖలు

ప్రమాద నేపథ్యంలో నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూషన్ (నీరీ) సంస్థ ఈ ప్రాంతంలో పర్యావరణం, భూగర్భ జలాలు, వాయుకాలుష్య తీవ్రత తదితర అంశాలపై పరిశోధన చేసింది. అదేవిధంగా నలుగురు వైద్యుల బృందం

... మిగతా 6వ పేజీలో

అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి



విషవాయువు లీకేజీ జరిగిన సమయంలో మా కుటుంబ సభ్యులంతా మూర్ఛపోయి కొన ఊపిరితో ఆస్పత్రిలో చేరాము. నేటికీ అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఎల్జీ పాలిమర్స్ బాధితులకు ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చినా కార్పొరేట్ ఆస్పత్రుల్లో పూర్తిగా ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

\- ఇల్లపు లక్ష్మి, వెంకటాపురం గ్రామం

ఎంఎస్ఎంఈ పార్కుతో వలసల నివారణ



ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుతో వలసల నివారణ సాధ్యమవుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. పద్మనాభం మండలం కృష్ణాపురంలో మంగళవారం పార్కు ఏర్పాటుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి భూమి పూజ చేశారు.

- వివరాలు 8లో

ఉక్కు యాజమాన్యానికి షర్మిల డెడ్‌లైన్

- తొలగించిన కాంట్రాక్టు కార్మికులను 20లోగా విధుల్లోకి తీసుకోకుంటే 21 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించిన పీసీసీ చీఫ్
- నరేంద్రమోదీ పాలనలో స్టీల్‌ప్లాంటుకు గ్రహణం పట్టిందని విమర్శ

-వార్త మెయిన్ 3లో



ఉక్కు రిలే దీక్షల శిబిరంలో వైఎస్ షర్మిల

అప్పన్న సన్నిధిలో వైష్ణవ శ్రీరామనవమి పూజలు



అభిషేకాలు, పారాయణలు చేస్తున్న వైదికులు

సింహాచలం, మే 6 (ఆంధ్రజ్యోతి) : వరాహ లక్ష్మీనృసింహస్వామి సన్నిధానంలో చక్రవర్తి తిరుమగనార్ తిరునక్షత్ర (వైష్ణవ శ్రీరామనవమి) పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రతి ఏటా మేష మాసంలో వచ్చే శుక్లపక్ష నవమిని పురస్కరించుకుని తిరుమగనార్ తిరునక్షత్ర పూజలు చేయడం ఆచారంగా వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వేకువజామున సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి ప్రభాతారాధనలు యథావిధిగా పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులు ఆళ్వార్లతో ఆస్థాన మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ స్థానాచార్యులు డా.టీపీ రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో తొలుత షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పండితులు వేదపారాయణలు చేయగా, ఆలయ అధ్యాపకులు నాలాయిర దివ్యప్రబంధ పఠనం కావించగా, అర్చకస్వాములు పంచామృతాలు, పవిత్ర గంగధారా జలాలతో విశేష అభిషేకాలు వైభవంగా చేపట్టారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలను స్వామికిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. పూజల్లో ఆలయ ఏఈవో ఎన్.ఆనందకుమార్, పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు పాల్గొన్నారు.

జీవీఎంసీకి కమిషనర్‌ను నియమించాలి : గంటా నూకరాజు

భీమునిపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి) : మహా విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీకి కమిషనరు నియమించడంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవీఎంసీకి రెగ్యులర్ కమిషనర్ నియమించకపోవడం వల్ల పాలనలో స్తబ్ధత నెలకొందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఆర్థిక రాజధానిగా, పెద్ద కార్పొరేషన్‌గా ఉన్న విశాఖకు కమిషనర్ బదిలీ అయి మూడు నెలలు గడుస్తున్నా, ఆ స్థానంలో రెగ్యులర్ కమిషనర్‌ను నియమించకపోవడం వల్ల ప్రజల్లో అపోహలు నెలకొంటున్నాయని నూకరాజు అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్‌లు జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలని కోరారు.



పనులను పర్యవేక్షిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎట్టకేలకు డ్రైనేజీలపై సిమెంటు పలకల తొలగింపు

సాగర్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): సాగర్‌నగర్ హెచ్ఐజీ-2 గృహ సముదాయాలకు ఉన్న మురుగు నీటి కాలువలపై సిమెంటు పలకల తొలగింపు ప్రక్రియను మంగళవారం చేపట్టారు. గృహ సముదాయాల వద్ద కొన్నేళ్లుగా డ్రైనేజీలపై పలకలు ఉండడం వల్ల పారిశుధ్య సిబ్బంది కాలువలను శుభ్రపరచడం లేదు. దీంతో ఈ ప్రాంతంలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో పూడుకుపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి. దీనిపై పలుమార్లు 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు ప్రచురించడంతో ఎట్టకేలకు జడ్సీ కనకమహాలక్ష్మి స్పందించి డ్రైనేజీలపై పలకలను తొలగించే చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఎక్స్‌కవేటర్ సాయంతో పలకల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

ఈసెట్ రాయలేకపోయిన విద్యార్థి

తప్పుడు సమాచారమే కారణం..



విద్యార్థి ఆదిత్య

కొమ్మాది, మే 6 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి గాయత్రి విద్యాపరిషత్ అటానమస్ కళాశాలలో ఈసెట్ రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థికి హాల్ టికెట్‌పై గజిటెడ్ అధికారి సంతకం ఉండాలని ఎవరో చెప్పడంతో ఆ సంతకం కోసం వెళ్లి మళ్లీ కేంద్రానికి ఆలస్యంగా చేరుకోవడంతో నిర్వాహకులు లోపలకు అనుమతించ లేదు. దీంతో ఆ విద్యార్థి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. సింహాచలానికి చెందిన టి.ఆదిత్య ఈసెట్ రాసేందుకు కలిసి ఉదయం ఆరున్నరకే గాయత్రి విద్యాపరిషత్‌కు చేరుకున్నాడు. అయితే హాల్ టికెట్‌పై గజిటెడ్ అధికారి సంతకం ఉండాలని ఎవరో చెప్పడంతో సమీపంలో తెలిసిన వారెవరూ లేకపోవడంతో సింహాచలం వెళ్లాడు. అక్కడ సంతకం చేయించుకుని తిరిగి వచ్చేసరికి సమయం అయిపోవడంతో పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్ష కేంద్రం వద్ద సరైన సమాచారం లభ్యం కాకపోవడం వల్లే తమ కుమారుడు పరీక్ష రాయలేకపోయాడని తల్లి వాపోయింది. కాగా గజిటెడ్ అధికారి సంతకం ఉండాలని తాము ఎవరికీ చెప్పలేదని, సకాలంలో కాలేజీకి వచ్చిన వారందరినీ లోపలకు అనుమతించామని నిర్వాహకులు పేర్కొన్నారు.

గ్రామాలకు రక్షిత తాగునీరు

▸▸ చిప్పాడ పరిధిలోని గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసిన దివీస్



నాగమయ్యపాలెంలో ఆర్వో ప్లాంటు నుంచి రక్షిత నీరు పట్టుకుంటున్న గ్రామస్థులు

భీమునిపట్నం (రూరల్), మే 6 (ఆంధ్రజ్యోతి) : భీమిలి మండలం చిప్పాడ పరిధిలోని వివిధ గ్రామాల్లో దివీస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల ద్వారా తాగునీరు అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నీటి కోసం గ్రామస్థులకు కేన్‌లను కూడా సరఫరా చేశారు. అన్నవరం, నాగమయ్యపాలెం, ఎర్రయ్యపాలెం, చిప్పాడ. ఎరుసుపేట, మూలకుద్దు, తదితర గ్రామాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్థులందరికీ సురక్షితమైన తాగునీరు అందుతోంది. వేసవిలో గ్రామస్థులు తాగునీటికి ఇబ్బంది పడకుండా నిరంతరం తాగునీరు అందించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సురక్షితమైన సుజలధారను అందించడం వల్ల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నీరు పట్టుకోవడానికి వీలుగా వారికి కేన్‌లను కూడా అందించారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

జడ్సీ కనకమహాలక్ష్మి



ముస్లిం కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న జడ్సీ కనకమహాలక్ష్మి

కొమ్మాది, మే 6 (ఆంధ్రజ్యోతి) : కాలనీలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని,తద్వారా అందరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని జీవీఎంసీ జోన్-2 జడ్సీ కనకమహాలక్ష్మి అన్నారు. మంగళవారం 6వ వార్డులోని ఆర్‌హెచ్ కాలనీ, ఉస్మానియా కాలనీల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని స్థానికులు జడ్సీని కోరగా, ఇళ్ల పట్టాల సమస్య భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లామని త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని టీడీపీ ఆరోవార్డు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ వారికి వివరించారు. కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతగా నిలిచిన నియాన్ గ్రీన్ కలర్స్ జట్టు

వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరిపాలన భవన కార్యాలయాల సిబ్బంది మధ్య నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలుగా నియాన్ గ్రీన్ కలర్స్ జట్టు నిలిచింది. రనర్స్‌గా బ్లూ బ్లాస్టర్స్ టీం నిలిచింది. వీరికి ఉపకులపతి జీపీ రాజశేఖర్ బహుమతులను ప్రదానం చేశారు.

గ్రీన్ థండర్స్ మేనేజర్ డాక్టర్ పీవీఎస్ఎన్వీ సాంబమూర్తి, కెప్టెన్ పి.రాజేంద్రప్రసాద్, బ్లూ బ్లాస్టర్స్ మేనేజర్ ఆర్.శ్రీనివాస్, కెప్టెన్ కె.సంతోస్ కుమార్‌లను, ఇతర క్రీడాకారులను అధికారులు అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.



రన్నర్స్‌గా నిలిచిన బ్లూ బ్లాస్టర్స్ టీం

విజిలెన్స్ అవగాహన పోస్టర్ విడుదల

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : అవినీతి నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలు, ఉద్యోగుల్లో అవగాహన పెంచేందుకు ప్రివెంటివ్ విజిలెన్స్ అవగాహన ప్రచారం పోస్టరు, వీడియోను విశాఖపట్నం పోస్టల్ డివిజన్ మంగళవారం ఎంవీపీ కాలనీలోని డివిజన్ హెడ్ కాన్ఫరెన్స్‌లో ఆవిష్కరించారు. ఉద్యోగుల్లో నైతిక విలువలు, పారదర్శకత, బాధ్యతాభావం పెంపొందించేందుకు, అవినీతి నివారణ, నిబంధనల ప్రకారం నడచుకునేందుకు ఈ పోస్టరును రూపొందించినట్టు చీఫ్ మాస్టర్ జనరల్ కె.ప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ జనరల్స్ డీఎస్వీఆర్ మూర్తి, వి.ఉపేందర్, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ సంతోష్ నేతా, సీనియర్ సూపరింటెండెంట్ గజేంద్రకుమార్ మీనా, డెప్యూటీ సూపరింటెడెంట్ పి.కోమల్‌కుమార్ పాల్గొన్నారు.

'విద్యార్థులకు మూడు భాషల్లో పరిజ్ఞానం అవసరం'



మాట్లాడుతున్న రిటైర్డ్ టీచర్ బంగారు చిట్టి

సింహాచలం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జాతీయ, అంతర్జాతీయంగా, స్థానికంగా వినియోగపడే హిందీ, ఇంగ్లీషు, తెలుగు భాషలపై విద్యార్థులందరూ పరిజ్ఞానం కలిగి ఉండాలని విశ్రాంత ఉపాధ్యాయులు పాలెపు బంగారుచిట్టి అన్నారు.

అడివివరం శాఖా గ్రంథాలయాధికారి ఎన్వీ నరసింహం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బంగారుచిట్టి మాట్లాడుతూ మూడు భాషల ప్రాధాన్యాన్ని వివరించారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాష పట్ల ప్రత్యేక అభిమానం ఉండాలన్నారు. విద్యార్థులతో తెలుగులో కొన్ని ప్రత్యేక రచనలు రాయించారు. అనంతరం విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, పెన్‌లు, బిస్కెట్లు అందజేశారు.

నేడు మంగమారిపేట తీరంలో లంకా దహనం

▸▸ ఎర్నిమాంబ పండగలో భాగంగా నిర్వహణ



తీరంలో లంకా దహనానికి రూపుదిద్దుకుంటున్న సెట్

భీమునిపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): బీచ్ రోడ్డులోని మంగమారిపేట గ్రామ దేవత ఎర్నిమాంబ పండగను ఈ నెల 3 నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నిర్వహించనున్న లంకా దహనం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నది. ఈ మేరకు మంగమారిపేట తీరంలో సినీ సెట్టింగు మాదిరిగా నిపుణులతో రావణాసురిడి లంక సెట్‌ను వేశారు. బుధవారం సాయంత్రం ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం రాత్రి గంటలకు లంకా దహనం ప్రారంభమవుతుంది. అలాగే బాణసంచా కాల్పుస్తారు. ఈ పండగలో లంకాదహనం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గరికిన యల్లయ్య (కింగ్) తెలిపారు. కాగా ఎర్నిమాంబ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం కోయ డ్యాన్స్, గోవింద, గోవింద డ్యాన్స్, నెమలి నృత్యం, ధూమ్ ధడాకా డ్యాన్స్, తదితర సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

భక్తి ప్రపత్తులతో అనంతుడి ఆలయ శిఖర ప్రతిష్ఠ



వాస్తుపూజ చేస్తున్న వేదపండితులు, పక్కన అగ్ని ప్రతిష్ఠాపన చేస్తున్న దృశ్యం

పద్మనాభం, మే 6 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని ఆలయ మహా సంప్రోక్షణ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాన్ని రెండో రోజైన మంగళవారం కూడా అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. దేవస్థానం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పి.సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, రుత్విక్ వరుణం, వాస్తు పూజ, హోమం తదితర కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ఠాపనం, హోమాలను జరిపారు. ఈవో నానాజీ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

ఆర్జిత సేవల రద్దు సమాచారం లేక భక్తుల ఇక్కట్లు

సింహాచల దేవస్థానం పీఆర్వో కార్యాలయ సిబ్బందిపై ఆగ్రహం

సింహాచలం, మే 6 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో జరగాల్సిన ఆర్జిత సేవలు రద్దు అయ్యాయనే సమాచారం లేకపోవడంతో పలువురు భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రతిరోజు జరిగే సహస్రనామ తులసీ దళార్చన, గరుడసేవ, నిత్య కల్యాణం వంటి పలు ఆర్జిత సేవలను మంగళవారం ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన తిరుమగనార్ తిరునక్షత్ర పూజల కారణంగా వైదికులు రద్దు చేశారు. అయితే ఈ విషయంపై అటు ప్రజా సంబంధాల విభాగ అధికారులకు కానీ పత్రికలకు గానీ ఆలయ అధికారుల నుంచి సమాచారం అందలేదు.

దీంతో నగరానికి చెందిన కొంతమంది భక్తులు మంగళవారం ఉదయం పీఆర్వో కార్యాలయంలో సేవల టికెట్ల కొనుగోలుకు యత్నించగా ఆయా సేవలు రద్దయినట్టు సిబ్బంది బదులిచ్చారు. దీంతో వారు ముందస్తు సమాచారం లేకుండా సేవలను ఎలా రద్దు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆలయ ప్రధాన అర్చకున్ని ప్రశ్నించగా.. ఆయా ఆర్జిత సేవల రద్దు విషయాన్ని అధికారులకు ఎప్పుడో చెప్పామని బదులిచ్చారు. ఇటువంటి సమాచార లోపం అప్పన్న ఆలయంలో తరచూ జరుగుతుండడం శోచనీయం.

అప్పన్న ఒలుపు చందనం కోసం భక్తుల నిరీక్షణ

ఏడాది పొడవునా పూజలందుకున్న సింహాచల వరాహలక్ష్మీనృసింహ స్వామి ఒలుపు చందనం కోసం భక్తులు నిరీక్షిస్తున్నారు. ఏప్రిల్ 30న జరిగిన చందనోత్సవం కోసం స్వామిపై నుంచి తీసిన ఒలుపు చందనాన్ని మహా ప్రసాదంగా భక్తులు భావిస్తారు. అంతటి మహిమాన్విత ఒలుపు చందనం ఈ ఏడాది 97 కిలోల వరకు వచ్చింది. దీనిని కొనుగోలు చేసేందుకు వందలాది మంది భక్తులు కొద్ది రోజులుగా వేచి చూస్తున్నారు. మహాప్రసాదంగా భావించే ఈ ఒలుపు చందనాన్ని ఆలయ అధికారులు ప్యాకెట్లుగా చేయించి సింహగిరిపై ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తారు. త్వరితంగా వీటి విక్రయాలను చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

'గీతం'లో డెమెకాన్ సదస్సు వెబ్‌సైట్ ఆవిష్కరణ

ఎండాడ, మే 6 (ఆంధ్రజ్యోతి): గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆధ్వర్యంలో డిసెంబరు 5, 6 తేదీల్లో డెమ్‌కాన్-2025 పేరుతో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు సంబంధించిన ప్రత్యేక వెబ్‌సైట్, వాల్ పోస్టరును గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ మంగళవారం ఆవిష్కరించారు. ఈ జాతీయ సదస్సులో డెమెన్షియా ఇండియా అలయన్స్ (డీఐఏ)తో అనుబంధం ఉన్న ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వివిధ అంశాలపై చర్చిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహక కమిటీ కో-చైర్‌పర్సన్, స్నేహసంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జి.సాంబశివారావు, వైద్యులు కె.కుమార్‌రాజా, ఎన్ఎస్ రాజు, నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ కేవీ లూ, సహ కార్యదర్శి సీహెచ్ కిశోర్‌కుమార్, జిమ్‌సర్ ఆపరేషన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

188 మందికి నేత్ర వైద్య పరీక్షలు

భీమునిపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): భీమిలి సీడీ వెల్ఫేర్ అసోసియేషన్, ది సన్ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సన్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల వైద్యులు, సిబ్బంది పాల్గొని 188 మందికి పరీక్షలు చేశారు. వీరిలో 45 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించినట్టు అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు తెలిపారు. అలాగే మరో 44 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారని, వారికి త్వరలో వాటిని ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు కృష్ణవేణి, బి.వివేక్‌వర్మ, బీఎన్‌డబ్ల్యూ సభ్యులు డాక్టర్ ఎన్ఎల్ రావు, ఎం.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరెడ్డి, ఎస్.రమణప్రసాద్, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలల్లో రడీమేడ్ మరుగుదొడ్లు

భీమునిపట్నం (రూరల్) మే 5 (ఆంధ్రజ్యోతి) : భీమిలి రూరల్ మండలం పరిధిలో వివిధ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ముందుగా తయారు చేసిన మరుగుదొడ్లను అమర్చే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన నిధులతో ఇప్పటి వరకు మజ్జివలస, చిట్టివలస ప్రాంతాల్లో వీటిని అధికారులే దగ్గరుండి వీటిని అమర్చారు. సెంటు స్థలం ఉన్న ప్రాంతంలో పెద్ద గొయ్యి తీసి అక్కడ ముందుగా ప్లాస్టిక్‌తో తయారు చేసి తీసుకుని వచ్చిన ట్యాంకును ఈ గోతిలో దించుతారు. మరుగు దొడ్డికి అవసరమైన మిగిలిన పరికరాలను కూడా దానికి అనుసంధానం చేస్తారు. చిన్న షెడ్డులా దాని చుట్టూ నిర్మిస్తారు. ఈ యూనిట్‌కి రన్నింగ్ వాటర్‌ను కల్పిస్తారు. ఈ విధంగా చేయడం వల్ల అయిదారు సంవత్సరాల తర్వాత అందులో వ్యర్థాలను తొలగించడం చాలా సులువు అవుతుందని అంటున్నారు. డ్రెడ్జింగు కార్పొరేషన్‌తో పాటు విశాఖకు చెందిన కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు వీటిని ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నాయి. పాఠశాలల్లో ప్రభుత్వం విడుదల చేస్తున్న విద్యా గ్రాంటుతో చిన్న షెడ్లు మాదిరిగా నిర్మించినట్టయితే ఈ రెడీమేడ్ లెట్రిన్ పరికరాలను తీసుకుని వచ్చి వారే అమర్చి వినియోగంలోకి తీసుకుని వస్తారు. ఇందుకోసం రూ.3.20 లక్షల వ్యయం అవుతోందని అంటున్నారు. సాధారణంగా పాఠశాలల్లో సర్వశిక్షా అధికారులు రూ1.75 లక్షలు వ్యయం చేసి మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. రెడీమేడ్‌గా నిర్మిస్తున్న వీటికి ఏర్పాటు చేయడానికి సమయం వృథా కాకుండా కేవలం రెండు రోజుల్లో నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. పాఠశాలలో ఇటువంటి యూనిట్లు రెండు ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందని అంటున్నారు. దీనికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రన్నింగ్ వాటర్ సదుపాయాన్ని పాఠశాలలో ఉన్న మోటారు ద్వారా సమకూరుస్తున్నారు.

ఈ విధానంలో భీమిలి మండలంలో తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో కూడా ఇటువంటివి ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం పరిశీలనా కార్యక్రమాన్ని చేపట్టారు. దాతలు ముందుకు వస్తే వారితోనూ లేకపోతే సర్వశిక్షా గ్రాంట్లుతోనూ ఏర్పాటు చేస్తారని అంటున్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆరిలోవ, మే 6 (ఆంధ్రజ్యోతి) : చినగదిలి శ్రీనార్త్ షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ అంబికా సమేత మృత్యుంజయేశ్వర స్వామి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకం, అనంతరం మృత్యుంజయేశ్వర స్వామికి మహన్యాస పూర్వ ఏకదశ సత్యనారాయణ స్వామి వ్రతం విరాట్ విశ్వకర్మ వ్రతాన్ని ఆలయ అర్చకులు నగేష్ శర్మ, ప్రభాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ట్రస్టు వానపల్లి అప్పారావు దంపతులు, శ్రీహరి దంపతులు, మంగరాజు దంపతులు, కాకినాడ వెంకటరమణ దంపతులు, ఎ. శ్రీనుస్వామి దంపతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రేపటి నుంచి కేంద్ర స్టాండింగ్ కమిటీ పర్యటన

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు విశాఖపట్నంలో పర్యటిస్తుంది. కమిటీ చైర్మన్ సునిల్ దత్తాత్రేయ థాక్రే, ఇతర సభ్యులు ఇక్కడి రిఫైనరీలు, ఇతర ప్రాంతాలను సందర్శిస్తారు.

నాడు రోజు కూలీలు.. నేడు ఇంజనీర్లు

... 5వ పేజీ తరువాయి

ఇస్తామని స్పష్టంచేశారు.

బయటకు రాని చందనోత్సవం వ్యయాలు

సింహగిరిపై ఉత్సవాల సందర్భంగా విద్యుద్దీపాల అలంకరణ ఖర్చుల్లో లక్షలాది రూపాయలు ఇంజనీరింగ్ విభాగం అడ్డగోలుగా మింగేస్తోంది. ఏటా చందనోత్సవాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. దేనికి ఎంత ఖర్చు అయిందో ఒక్క ఏడాది కూడా వెల్లడించలేదు. విలేకరులు అడిగినా ఇంకా తేలలేదు అని చెప్పడమే తప్ప ఎంత అంచనా వ్యయం అనుకున్నారు?.. వాస్తవంగా ఎంత అయింది?, ఆదాయం ఎంత వచ్చింది?...అనే వివరాలు ఒక్క ఏడాదీ చెప్పలేదు. వీటిపై విజిలెన్స్ విచారణ జరిపిస్తే అవకతవకలు మరిన్ని వెలుగులోకి వస్తాయి.

ప్రాణాలు తీస్తున్న వివాహేతర సంబంధాలు

... 5వ పేజీ తరువాయి

అనే అతను కొమ్మాదిలో తాను అద్దెకుండే ఇంట్లోనే ప్రియురాలిని చంపేసి మృతదేహాన్ని ప్లాస్టిక్ డ్రమ్ములో పెట్టి సీల్ చేశాడు. ఆరు నెలలు గడిచినా రుషి ఇంటికి రాకపోవడంతో యజమాని ఇంటిని శుభ్రం చేసే క్రమంలో ప్లాస్టిక్ డ్రమ్ముసీల్ తీసి చూసేసరికి మహిళ మృతదేహం కుళ్లిపోయి కనిపించింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేయగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళగా నిర్ధారించి, నిందితుడిని అరెస్టు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో జరిగిన ఇలాంటి ఉదంతాలు అనేకం ఉన్నాయి. వివాహేతర సంబంధాల కారణంగా హత్యలు పెరుగుతుండడం నగరవాసులతో పాటు పోలీస్ వర్గాలను సైతం ఆందోళనకు గురిచేస్తోంది.

ఆర్ఈసీఎస్ ఉద్యోగుల జీతాల పెంపునకు రూ.3 కోట్ల డీల్!?

... 5వ పేజీ తరువాయి

కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలి. అక్కడి నుంచి వచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం కుదరదని కమిషనర్ చెబితే అంతా మిన్నకున్నారు.

ఇప్పుడు కూడా అలాగే కమిషనర్ నిర్ణయం కోరాల్సి ఉంది. కానీ అటువంటిదేమీ లేకుండానే రాజకీయ ఒత్తిళ్లకు లొంగి పీఆర్సీ వర్తింపజేసేశారు.

దీనిపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది.

విషం చిమ్మిన రాత్రికి ఐదేళ్లు

... 5వ పేజీ తరువాయి

సుదీర్ఘ పరిశోధన జరిపి ప్రమాదం జరిగిన ప్రదేశంలో చేపట్టాల్సిన చర్యలపై అనేక సూచనలు చేసింది. స్టైరిన్ ప్రభావం వల్ల ప్రజలకు సుదీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున తరచూ పరీక్షలు నిర్వహిస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని పేర్కొంది. అయితే సహాయక చర్యలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

నీరుగారిన ఆస్పత్రి నిర్మాణం ప్రతిపాదన

బాధితులకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణుల పరిశోధనలో తేలింది. ఈ క్రమంలో వెంకటాపురం గ్రామంలో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని గత ప్రభుత్వంలో నేతలు హామీ ఇచ్చినా నెరవేరలేదు.

కూటమి అధికారంలోకి వచ్చాక...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిత్తూరులోని శ్రీసిటీలో ఎల్జీ కెమికల్స్ సంస్థ పునఃప్రారంభమైంది. అందులో వెంకటాపురం గ్రామానికి చెందిన సుమారు 20 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. దీంతో పాటు ఎల్జీ బాధితులకు సుమారు రూ.60 కోట్లు పరిహారం అందేశారు.



బాధితులకు పరిహారం అందజేయాలి

- ఎన్.శ్రీనివాసరావు, బాధితుల సంఘ కార్యదర్శి

ఎల్జీ విషవాయువు ఘటనలో బాధితులకు పరిహారం అందించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. గ్రామంలోని బాధితులను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం గోపాలపట్నంలోని పలు ప్రాంతాల వారికి పరిహారం అందజేశారు. ప్రస్తుతం ఘటన జరిగిన ఐదేళ్లు గడిచినా గ్రామానికి చెందిన 38 కుటుంబాలకు చెందిన 180 మందికి ఇంకా పరిహారం అందలేదు. ఆ రూ.10 వేలతో పాటు ఇటీవల ఎల్జీ సంస్థ అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు అందజేయాలి.

చేపల బజార్‌లో మరుగుదొడ్ల శుభ్రతకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



చేపల మార్కెట్‌లో మరుగుదొడ్లను శుభ్రం చేస్తున్న జీవీఎంసీ పారిశుధ్య విభాగం సిబ్బంది

పెదవాల్తేరు, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 19వ వార్డు పెదజాలారిపేటలో గల చేపల మార్కెట్‌లో పరిశుభ్రతకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నెల 5న 'ఆంధ్రజ్యోతి'లో 'చేపల బజార్‌లో కనీస సౌకర్యాలు కరువు' శీర్షిన ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ అధికారులు స్పందించి బజార్‌లో మరుగుదొడ్లతో పాటు పరిసరాల శుభ్రతకు చర్యలు తీసుకున్నారు. మరుగుదొడ్లను పారిశుధ్యవిభాగం సిబ్బంది శుభ్రం చేశారు. దీంతో బజార్‌కు వచ్చే వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

యువతి అదృశ్యం

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ, అప్పుఘర్ ప్రాంతానికి చెందిన యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఎం.దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకోజీపాలెంలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న మారుపల్లి సంధ్య (24) ఈ నెల 3న విధులకు వెళి తిరిగి ఇంటికి రాలేదు. పలు చోట్ల వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో సోదరుడు వంశీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): దూర ప్రాంత ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచు కుని దువ్వాడ మీదుగా చర్లపల్లి, నహర్లగున్ మధ్య రానుపోను నాలుగు ట్రిప్పులు ప్రత్యేక రైళ్ల సర్వీసులను నడుపుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 07046 నంబరు గల రైలు ఈనెల 10 నుంచి 31వ తేదీ వరకు ప్రతి శనివారం ఉదయం 8.40 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి అదేరోజు రాత్రి 9.13 గంటలకు దువ్వాడ, సోమవారం సాయంత్రం 4.00 గంటలకు నహర్లగున్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07047 నంబరు గల రైలు ఈనెల 13 నుంచి జూన్ మూడోతేదీ వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 1.00 గంటలకు నహర్లగున్‌లో బయలుదేరి గురువారం ఉదయం 8.15 గంటలకు దువ్వాడ, రాత్రి 9.30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 16, వంకాయలు (తెలుపు)26, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 28, పచ్చిమిర్చి 24, కాకరకాయలు 34, బీరకాయలు 34, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 13, క్యారెట్ 28 దొండకాయలు 26, బంగాళ దుంపలు 22, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 44, అల్లం (పాతది)46, బరబాటి 28, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 48, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 70, కీరదోస 32, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడ దుంపలు 34, కంద 80, దేముడుచిక్కుడు 44, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనస పొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 18, మామిడిఅల్లం 56, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	130
లైవ్ ధర	150
విత్ స్కిన్	270
స్కిన్‌లెస్	280

జీవీఎంసీ వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి

» ఇంజనీరింగ్ అధికారులకు మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశం



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం/ వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ సొంత వాహనాలతోపాటు అద్దెప్రాతిపదికన వినియోగిస్తున్న వాటికీ తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటు చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు మెకానికల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాల నిర్వహణలో పారదర్శకతను పెంచడంద్వారా అనవసర వ్యయాలను తగ్గించేలక్ష్యంతో మెకానికల్, ప్రజారోగ్యవిభాగం అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షలో జీవీఎంసీకి వాహనాలు ఎన్ని, ఏ అధికారి ఎన్ని వినియోగిస్తున్నారు, జోన్ల వారీగా చెత్త తరలింపు వాహనాలు, బీచ్, రోడ్డు స్వీపింగ్, గెడ్డల్లో పూడికతీసే బాబ్‌కాట్‌లపై ఆరా తీశారు. అనవసర ఖర్చులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాలకు పెట్రోల్, డీజిల్ వినియోగంతోపాటు ఎక్కడకు తీసుకెళుతున్నారో డ్రైవర్ లాగ్‌బుక్‌లను తనిఖీ చేయడంతో పాటు జీపీఎస్ ద్వారా ట్రాక్ చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.శివప్రసాదరాజును ఆదేశించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రధాన గెడ్డలు, కాలువల్లో పూడికలను తొలగించేందుకు వీలుగా పరిశీలించాలని, తాను పరిశీలిస్తానన్నారు. చెత్తట్రాన్స్‌ఫర్ స్టేషన్ల వద్ద భద్రత దృష్ట్యా కాపలా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. నగరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఐ.నరేష్‌కుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్లు రమణమూర్తి, ఎస్ వర్మ, ఎస్ఈ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాలపై సమీక్ష

నగర వాసులకు తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన వనరుల ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు, ఏయే రిజర్వాయర్ నుంచి ఎంత నీరు సరఫరా అవుతోంది, ఎన్ని పంప్‌హౌస్‌ల ద్వారా అందిస్తున్నారో తెలుసుకున్నారు. నీటి సరఫరా నిర్వహణ ఖర్చులు అధికంగా ఉన్నందున, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల నుంచి పెండింగ్ చార్జీల వసూలుపై దృష్టి సారించాలని ఆదేశించారు. నీటి చౌర్యం లేకుండా బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, తాగునీటి పంప్‌హౌస్‌ల వద్ద పరిశుభ్రతతో పాటు, నిత్యం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కొత్తగా వేస్తున్న పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైపులైన్ల పనులు ఆలస్యమైనట్లు ఫిర్యాదులు వస్తున్నందున నెల రోజుల్లో పూర్తి చేయించాలని తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు కేవీఎన్.రవిని ఆదేశించారు. దీంతో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, దీనిపై అధికశాతం ఫిర్యాదుల వస్తున్నాయన్నారు. సచివాలయ కార్యదర్శులు నిత్యం వీధిదీపాలను పర్యవేక్షించాలన్నారు. బ్రిడ్జ్ అండ్ రూఫ్ సంస్థ సరిగా నిర్వహించకపోవడంపై సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేసి, చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ సంపత్‌కుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో జీవీఎంసీ తాగునీరు, ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఆనందం.. ఆహ్లాదం.. వ్యాయామం

» 15, 16 వార్డుల్లో పార్కుల ఆధునికీకరణపై సంతృప్తి » ఉదయం, సాయంత్రం వేళల్లో సందడిగా ఉద్యానవనాలు



పార్కులో వ్యాయామం చేస్తున్న యువకులు



ఆహ్లాదంగా ఉన్న పార్కు వాతావరణం

వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులకు ఆనందం.. వృద్ధులకు ఆహ్లాదం.. యువకులకు వ్యాయామం ఒకేచోట లభిస్తే ఇంకేం కావాలి. సకుటుంబ సపరివారపరంగా కదలి వెళ్లే చిన్నపాటి పార్కు.. మన ఊరిలో మనకు అందుబాటులోనే ఉంది. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా 15, 16 వార్డుల్లోని పలు పార్కుల్లో వాకింగ్ ట్రాక్, చల్లని నీడ.. ఆహ్లాదకర గాలిని అందించే చెట్లు, చిన్నారులు సరదాగా గడిపేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలతో పాటు కుటుంబ సభ్యులు ఉదయం, సాయంత్రం పార్కుకు వచ్చి ఆటవిడుపు పొందుతున్నారు. ఉదయం పూట యువకులు, వృద్ధులు వాకింగ్ చేసేందుకు, వ్యాయామం చేసేందుకు అనువుగా, సాయంత్రం పూట చిన్నారులు, వృద్ధులు సేదతీరేందుకు, ఆడుకునేందుకు, సరదాగా గడిపేందుకు సులువుగా ఈ పార్కులు అన్ని విధాల తీర్చిదిద్దారు. పరిసర ప్రాంతాల వాసులంతా ఉదయం, సాయంత్రం పార్కులకు అధిక శాతం వస్తుండడంతో పార్కులు సందడిగా మారుతున్నాయి. పార్కుల్లో ఏర్పాట్లు బాగున్నాయంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సముద్రంలోకి మురుగునీరు విడుదలపై ఫిర్యాదు



సముద్రంలోకి విడిచిపెడుతున్న మురుగు నీరు

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 19వ పరిధిలోని ఎంవీపీ కాలనీ అప్పుఘర్ లుంబినీ పార్కు సమీపంలో కొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన సాయి ఆసియన్ కారు వాషింగ్ సెంటర్ నుంచి మురుగు నీరు, శుద్ధి చేయని ఆయిల్ వ్యర్థాలను సముద్రంలోకి వదులుతున్నారంటూ జిల్లా కలెక్టరుకు మత్స్యకారుల యువజన సంక్షేమ సంఘం ఫిర్యాదు చేసింది. పరిశ్రమలు, నగరాలు, పట్టణాలు, ఇతరత్రా నివాస ప్రాంతాల నుంచి వెలువడే శుద్ధి చేయని వ్యర్థాల మురుగు నీరును సముద్రంలోకి విడిచిపెడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సీఆర్‌జెడ్ నిబంధనలు చెబుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే బోరు మోటారు ద్వారా భూగర్భ జలాలను ఇక్కడ తీయకూడదని, ఆ నిబంధనను కూడా ఇక్కడి వారు అతిక్రమిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అలాగే రహదారిపై ఫాస్ట్‌ఫుడ్ దుకాణాలు పెట్టి వ్యాపారం చేస్తున్నారని, దీనివల్ల బస్టాపులోని ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని సంఘం తరఫున తెడ్డు శంకర్రావు ఫిర్యాదు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు, జరిమానాలపై వాహనదారులకు అవగాహన



జరిమానాల గురించి వివరిస్తున్న పోలీసులు

మద్దిలపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చెల్లించాల్సిన జరిమానాలపై పోలీసులు మంగళవారం మద్దిలపాలెం కూడలిలో పోలీసులు అవగాహన కల్పించారు. గతంలో హెల్మెట్ ధరించకుంటే రూ.130 జరిమానా ఉండేది. ఇప్పుడు రూ.వెయ్యి జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ద్విచక్రవాహనదారులకు అర్థమయ్యేటట్లు వివరించారు. నిబంధనల అతిక్రమణకు చెల్లించాల్సిన జరిమానాల వివరాలను చార్ట్ రూపంలో పోలీస్ అవుట్‌పోస్ట్ వద్ద ప్రదర్శించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు చార్ట్‌లు చూపించి ఏ నిబంధనను అతిక్రమిస్తే ఎంత జరిమానా చెల్లించాలో చూపించి మరీ అవగాహన కల్పించారు. మీ రక్షణ కోసం హెల్మెట్ ధరించాలని, లేదంటే జేబులకు చిల్లు తప్పదని హెచ్చరించారు. జరిమానాలు భారీగా పెరిగాయని, తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు.

కల్చరల్ హబ్‌గా నగరం

» విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన కూచిపూడి నృత్య చిన్నారులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

విశాలాక్షినగర్, మే 6 (ఆంధ్రజ్యోతి) : విశాఖ నగరం కల్చరల్ హబ్‌గా మారుతోందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణయాదవ్ అన్నారు. విశాలాక్షినగర్ రెవెన్యూ పార్కులో నగరానికి చెందిన చందన డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు గత ఏడాది బృంద నాట్యంలో 'గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అచీవర్స్ మీట్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హైదరాబాద్‌లోకి చెందిన భరత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గచ్చిబౌలీ స్టేడియం వేదికగా గత ఏడాది డిసెంబర్‌లో 4219 మంది ఒకేసారి బృంద నాట్యం చేసిన సంగతి విదితమే. ఈ బృందంలో నగరానికి చెందిన చందన డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు 51 మంది పాల్గొన్నారు. బృంద నాట్యాన్ని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ టీమ్ గుర్తించి అవార్డులు, పతకాలను విద్యార్థులకు ప్రదానం చేసింది. ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చందన డ్యాన్స్ అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ కూచిపూడి నాగచందన ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ పార్కులో మంగళారం కళాకారులను అభినందిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు తర్ఫీదునిస్తూ అరుదైన రికార్డు సాధించిన అకాడమీ నిర్వాహకులకు అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, కార్పొరేటర్ స్వాతిదాస్, సదరన్ విద్యా సంస్థల ప్రతినిధి పొన్నం సతీష్, విశాలాక్షినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన కోన తాతారావు



మంత్రి అచ్చెన్నాయుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న 'కోన'

గాజువాక, మే 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును డీసీసీబీ ఛైర్మన్‌గా నియమితులైన కోన తాతారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళంలో క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తాతారావు పుష్పగుచ్ఛం అందజేశారు. సహకార శాఖకు మంచిపేరు తెచ్చేందుకు కృషి చేయాలని ఆయనకు మంత్రి సూచించారు. ఈ నెల 9న నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో తాను బాధ్యతలు స్వీకరించనున్నట్టు ఈ సందర్భంగా కోన తాతారావు తెలిపారు.

మరణించిన జీవీఎంసీ ఉద్యోగి భార్యకు బీమా సొమ్ము అందజేత



మరణించిన జీవీఎంసీ ఉద్యోగి భార్యకు చెక్కు అందజేసిన మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ప్రజారోగ్య విభాగంలో కార్మికుడిగా పని చేస్తూ మరణించిన కిలాని గవరరాజు భార్య వరలక్ష్మికి బీమా కింద వచ్చిన మొత్తానికి చెక్కుని మేయర్ పీలా శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. మృతిచెందిన కార్మికుడు కిలాని గవరరాజు జీవీఎంసీ నాన్ పీహెచ్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం కలిగి ఉన్నారు. అనారోగ్యంతో రాజు ఇటీవల మృతి చెందడంతో సొసైటీ బీమా కింద రూ.2.83 లక్షలు పరిహారం వచ్చింది. దీంతో ఆమొత్తాన్ని సొసైటీ అధ్యక్షుడు వీవీవామనరావు, ట్రెజరర్ బి.తాతారావు, సొసైటీమేనేజర్ యర్రా ప్రసాదరావు సమక్షంలో మేయర్ వరలక్ష్మికి అందజేశారు.

విశాఖ మేయర్‌ను కలిసిన ఏపీ ఫెర్వాస్ కార్యవర్గ సభ్యులు



మేయర్ పీలా శ్రీనివాసరావుకు అభినందనలు తెలుపుతున్న ఏపీ ఫెర్వాస్ ప్రతినిధులు

వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుని మంగళవారం జీవీఎంసీలో ఆయన చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య (ఏపీఫెర్వాస్) కార్యవర్గ సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఫెర్వాస్ సమాఖ్య సభ్యులు నగరానికి సంబంధించిన అనేక సమస్యల గురించి మేయర్‌తో చర్చించారు. సమాఖ్య గత 9 సంవత్సరాలకు పైగా నగర పర్యావరణానికి చేసిన కృషిని మేయర్‌కు వివరించారు. ప్రతీ ఏటా జరిగే స్వచ్ఛసర్వేక్షణ పోటీలలో విశాఖకు ఉత్తమ ర్యాంకు రావడానికి ఏపీఫెర్వాస్‌లోని కాలనీ సంఘాలు ఎంతో కృషి చేశాయని తెలిపారు. ప్రస్తుతం విశాఖ నగరంలో గాజువాక నుంచి మధురవాడ వరకు ఉన్న 6 జోన్లలో ఏపీ ఫెర్వాస్‌కు సుమారు 150 కాలనీ సంక్షేమ సంఘాలు ఉన్నాయని, ఇవి కాక విజయవాడ, గుంటూరు, కాకినాడ తదితర నగరాల్లో కూడా సమాఖ్య శాఖలు ఉన్నాయని మేయర్‌కు తెలియజేశారు. మేయర్‌ను కలిసిన వారిలో ఏపీ ఫెర్వాస్ సభ్యులు ఉదయ్ శీర్షమే, కేఎస్ఆర్ మూర్తి, ఎం.దుర్గాప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, పి.రామారావు, కర్రి శేషగిరిరావు, ఆర్.ఐ.రత్నకుమార్, పి.లచ్చిరాజు, బి.మాధవరావు పాల్గొన్నారు.

పార్కులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పార్కు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఒకటో సెక్టరు నేతాజీనగర్ పార్కులో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ నిధులు రూ. 19 లక్షలతో చేపట్టనున్న రహదారులు, ఆర్చి, ఇతర మరమ్మతులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చోడె పట్టాభిరాం, కాళ్ల శంకర్, స్థానిక నాయకులు, పలువురు జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ ప్రారంభం



వాటర్ కూలర్ ప్రారంభిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, మే 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖపట్నం డిపోలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు మంగళవారం ప్రారంభించారు. ఆర్టీసీ కార్మికులకు, ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో విజయవాడ దుర్గా ఆటోమోటివ్ సంస్థ ఈ వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేసింది. దీనిని ప్రారంభించిన ఆర్ఎం మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకునిఆర్టీసీ కార్మికులు, ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రీజియన్‌లోని అన్ని డిపోలు, కాంప్లెక్సుల్లో చల్లని తాగునీరు అందుబాటులో ఉంచామన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర థీమ్ 'బీట్ ద హీట్' కార్యక్రమంలో భాగంగా వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. డిపో మేనేజర్ కె.గంగాధరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ, ఆర్టీసీ సూపర్ వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురికినీరు

» దుర్గంధంతో స్థానికుల ఇబ్బందులు



మ్యాన్ హోల్ నుంచి లీక్ అవుతున్న మురుగునీరు

ఆరిలోవ. మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 11వ వార్డులోని బాలాజీనగర్ దుర్గాలమ్మ గుడి సమీపంలోగల ప్రధాన రహదారిలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ నుంచి మురికి నీరు లీకవుతోంది. దీంతో తీవ్ర దుర్గంధం వెలజల్లుతుండడంతో భరించలేకపోతున్నామంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. వెంటనే పైపులైన్‌కు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గెస్ట్ లెక్చరర్స్‌కు నెలవారీ జీతాల చెల్లింపునకు చర్యలు

ప్రభుత్వంతో చర్చిస్తామని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న అతిథి అధ్యాపకులు

వెంకోజీపాలెం,మే 6 (ఆంధ్రజ్యోతి) : ప్రతి నెలా జీతాలు వచ్చేలా ప్రభుత్వంతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని గెస్ట్ లెక్చరర్స్ (అతిథి అధ్యాపకులు)కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయనను అతిథి అధ్యాపకుల సంఘం సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. అతిథి అధ్యాపకులకు నెలవారీగా జీతాలు ఇప్పించాలని కోరారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, జేఎన్టీయూ (కాకినాడ), ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలు ఇప్పటికే అతిథి అధ్యాపకులకు నెలవారీ జీతాలు ఇస్తూ ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే యూజీసీ నిబంధనలు కూడా అతిథి అధ్యాపకులకు అమలు చేయాలని ఆదేశాలు కూడా ఇవ్వటం జరిగిందన్నారు. ఏయూ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అతిథి అధ్యాపకులకు నెలవారీ జీతాలు ఇచ్చి పండుగ వాతావరణం కల్పించాలని సభ్యులు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సభ్యులు డాక్టర్ ఎం.సురేష్‌మీనన్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ దాస్, డాక్టర్ త్రినాథ్, డాక్టర్ సిరీష్, సురేంద్ర, గిరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి'


మాట్లాడుతున్న మూర్తియాదవ్

సీతంపేట, మే 6 (ఆంధ్రజ్యోతి) : పర్యాటక శాఖ ప్రసాద్ పథకం నిధుల దుర్వినియోగం కారణంగా సింహాచలం దేవస్థానంలో విషాదం నెలకొందని జన సేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. అంతర్లీన ప్రాజెక్టు అవకతవకలు, జీవీఎంసీ దాని అనుబంధ జి20, స్మార్ట్ సిటీస్ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రధాన విజిలెన్స్ కమిషనర్‌కు, రాష్ట్ర విజలెన్స్ కమిషనర్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి టూరిజం మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రసాద్ పథకానికి సంబంధించి పర్యాటక శాఖ సివిల్ పనుల కోసం విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై తక్షణ విచారణచేపట్టాలన్నారు. సింహాచలం దేవస్థానలంలో గోడ కూలి పోయిన ఘటనలో ఏడుగురు మృతి చెందారని, అధికార అనుమ తులు లేకుండా ఆలయ మాస్టర్ ప్లాన్‌ను ఉల్లఘించి ఈ నిర్మాణం చేపట్టారన్నారు.

యుద్ధం వస్తే దేశానికి అండగా నిలుద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్ కుమార్

సీతంపేట, మే 6 (ఆంధ్రజ్యోతి): భారత్- పాకిస్తాన్ యుద్ధం జరిగితే ప్రతి భారతీయుడు దేశానికి అండగా నిలవాలని, ఇది మనందరి దేశభక్తిని చాటిచెప్పే అద్భుత అవకాశమని కర్షకదేవోభవ జాతీయ అధ్యక్షుడు ఆడారి కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం జరగనున్న మాక్ డ్రిల్‌కు మద్దతుగా ద్వారకానగర్‌లో గల పౌర గ్రంథాలయంలో మంగళవారం పలు స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, వైద్య విద్యార్థులు, బోధి ధర్మ యుద్ధ కళాక్షేత్రం విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం వస్తే మన సైనికులు యుద్ధభూమిలో ప్రత్యక్షంగా పోరాడితే వారికి ప్రతి ఒక్క పౌరుడు అండగా నిలవాలన్నారు. డాక్టర్ జయంతి రమేష్, డాక్టర్ శ్రీవల్లి, తిలక్, శ్రీదేవి, వెంకటరావు, చిరంజీవిరావు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సింగాలమ్మ పండుగ

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 45వ వార్డు సింగాలమ్మపురంలో సింగమాంబ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామున అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. నేషనల్ పోర్టు ట్రస్ట్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు, కమిటీ ప్రతినిధులు అమ్మోరు, లక్ష్మణరావు, పైడిరాజు, సురేష్, ఆనంద్,.రాజు దర్శించుకున్నారు.

రైల్వేలో ఉత్తమ సేవకులకు సత్కారం


సత్కారం పొందిన రైల్వే ఉద్యోగులతో డీఆర్ఎం లలిత్ బొహ్రా, ఇతర అధికారులు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో అప్రమత్తత, చిత్తశుద్ధి పాటించి ఆదర్శనీయమైన సేవలందించిన వాల్తేరు రైల్వే ఉద్యోగులను డీఆర్ఎం లలిత్ బొహ్రా మంగళవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాలలోని ఉద్యోగులు అసాధారణ ప్రతిభతో విధులు నిర్వహించి, డివిజన్ పురోభివృద్ధికి కృషిచేయడం ఆనందదాయకమన్నారు. డీఆర్ఎం సత్కరించిన వారిలో అరకు సెక్షన్ ట్రాక్ మెయింటైనర్ కిలో సీతన్న, గూడ్స్ రైలు లోకో పైలట్లు డి.రాజమోహనరావు, ఎ.రామకృష్ణ, కె.రాజశేఖర్, గౌరీ శంకర్ కోతలి, అసిస్టెంట్ లోకో పైలట్ కె.రవికుమార్, స్టేషన్ మాస్టర్ కశంపూడి రాజశేఖర్, సీనియర్ ట్రయిన్ మేనేజర్లు ద్వారంపూడి సంతోష్, పైడి నాయుడు, పాయింట్స్ మేన్ ఎ.సన్యాసిరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు మనోజ్ కుమార్ సాహు, ఇ.శాంతారామ్, సీనియర్ డీవో ఎంకే సాహులతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

శోధన- పరిశోధన వ్యాసావళి ఆవిష్కరణ

ఆచార్య బాలమోహన్‌దాస్ రచనలను అభివర్ణించిన వక్తలు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కేసీ రెడ్డి తదితరులు

సీతమ్మధార, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పూర్వ ఉపకులపతి, గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య బాల మోహన్‌దాస్ రచించిన శోధన-పరిశోధన వ్యాసావళిని మంగళవారం ఆవిష్కరించారు. బుల్లయ్య కళాశాలలో గల గాంధీ సెంటర్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రానికి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పూర్వ కులపతి ప్రొఫెసర్ కేసీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య బాలమోహన్ దాస్ నేటి సమాజానికి చాలా అవసరమైన ఆలోచనాపరుడు, తత్వవేత్తగా పేర్కొన్నారు. బుల్లయ్య కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్, డాక్టర్ అండాశ్ అమ్మిశెట్టి, శ్రావణ్ షిప్పింగ్ ఎండీ డాక్టర్ సాంబశివరావు, కుమార్ రాజా ప్రాజెక్ట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.కుమార్ రాజా, లీడర్ దిన పత్రిక ఎడిటర్ వీవీ రమణమూర్తి, విశాఖ సంస్కృతి సంపాదకుడు సన్యాసిరావు తదితరులు ఆచార్య దాస్ రచనలను అభివర్ణించారు. రాజా కళాశాల మాజీ ఆంగ్ల విభాగాధిపతి వినయభూషణరావు ఈ సంకలనాన్ని సమీక్షించారు. ఈ వ్యాసాలు గురువు, శిష్యుల మధ్య చిరకాల బంధానికి సాక్ష్యంగా నిలిచాయన్నారు. ఆచార్య బాల మోహన్‌దాస్ తన స్పందన తెలుపుతూ ప్రచురణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను అంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ సెంటర్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ కేవీఎస్ మూర్తి, వి.సత్యవతి, పలువురు సాహితీవేత్తలు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

'సకాలంలో విద్యార్థులకు కిట్లు పంపిణీకి ఏర్పాట్లు'


స్టాక్ పాయింట్ పరిశీలిస్తున్న జయలక్ష్మి

కంచరపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు ఈ ఏడాది పంపిణీ చేయనున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను సకాలంలో అందించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఇన్‌చార్జి అధికారిణి జయలక్ష్మి తెలిపారు. గోపాలపట్నంలోని మండల వనరుల కేంద్రంలో గల స్టాక్ పాయింట్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్లకు వస్తున్న కిట్లు, వాటిని భద్రపరుస్తున్న గదులను పరిశీలించారు. అన్ని మండల కార్యాలయాలకు సకాలంలో ఇవి రానున్నాయన్నారు. అనం తరం వీటి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో డి. దివాకర్, సమగ్ర శిక్ష సీఎంవో దేముడు బాబు, మండల సీఆర్పీలు పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో పరదేశమ్మ జాతర


జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : తాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీతో పాటు పరిసర ప్రాంత ప్రజల ఆరాధ్య దేవత పరదేశమ్మ జాతర ఈ నెల 19, 20 తేదీల్లో అత్యంత ఘనంగా జరగనుందని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దాడి శ్రీనివాసరావు, కోరాడ సత్య శివరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆలయ ఆవరణలో కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 13వ తేదీ మంగళవారం అమ్మవారికి 10,001 బిందెలతో జలాభిషేకం, 19న తొలేళ్ల ఉత్సవం, 20న అమ్మ వారి ప్రధాన పండుగ జరపనున్నామన్నారు. ఏటా జరిగే ఈ వేడుకకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీసంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బోర వెంకటరెడ్డి, కోశాధికారి జీరు శ్రీనివాసరెడ్డి, ఆడిటర్ మొల్లేటి వెంకట అప్పారావు, ఆలయ పూజారి అనిల్, మాజీ కార్యదర్శి జీఆర్‌కే రాజు, ఆలయ ప్రతినిధులు సీరపు శ్రీను, నూనెల పోలారావు, సదరం కనక రాజు, డీవీ అప్పారావు, పోలారెడ్డి, ఆర్‌వీ రమణ పాల్గొన్నారు.

ఘనంగా అనంతుడి ఆలయ శిఖర ప్రతిష్ఠ


అనంత పద్మనాభస్వామి ఆలయంలో అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తు పూజ చేస్తున్న వేదపండితులు

పద్మనాభం, మే 6 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని ఆలయ మహా సంప్రోక్షణ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాన్ని రెండో రోజైన మంగళవారం కూడా అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. దేవస్థానం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పి.సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, రుత్విక్ వరుణం, వాస్తు పూజ, హోమం తదితర కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం అగ్ని మధనం, అగ్ని ప్రతిష్ఠాపనం, హోమాలను జరిపారు. ఈవో నానాజీ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

ఫైరింగ్‌లో రాణించిన ఉన్నత పాఠశాల క్యాడెట్లు


ఫైరింగ్ చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జూనియర్ వింగ్, జూనియర్ డివిజన్ ఫైరింగ్ పోటీల్లో 26వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీలో గల జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్లు అద్భుతంగా రాణించారని చీఫ్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎంఎస్‌వీ విశ్వనాథం తెలిపారు. విజయనగరం జిల్లా కొరుకొండ సైనిక్ స్కూల్‌లో ఈ నెల నాలుగో తేదీ నుంచి ప్రారంభమైన క్యాంప్‌నకు ఉత్తరాంధ్ర నుంచి 554 మంది ఎన్‌సీసీ విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీరిలో మంగళవారం 106 మందికి ఫైరింగ్ నిర్వహించగా, తమ పాఠశాల విద్యార్థులు అందులో చక్కని ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు.

చర్లపల్లి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): దూర ప్రాంత ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచు కుని దువ్వాడ మీదుగా చర్లపల్లి, నహర్లగున్ మధ్య రానుపోను నాలుగు ట్రిప్పులు ప్రత్యేక రైళ్ల సర్వీసులను నడుపుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 07046 నంబరు గల రైలు ఈనెల 10 నుంచి 31వ తేదీ వరకు ప్రతి శనివారం ఉదయం 8.40 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి అదేరోజు రాత్రి 9.13 గంటలకు దువ్వాడ, సోమవారం సాయంత్రం 4.00 గంటలకు నహర్లగున్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07047 నంబరు గల రైలు ఈనెల 13 నుంచి జూన్ మూడోతేదీ వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 1.00 గంటలకు నహర్లగున్‌లో బయలుదేరి గురువారం ఉదయం 8.15 గంటలకు దువ్వాడ, రాత్రి 9.30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.

రేపటి నుంచి కేంద్ర స్టాండింగ్ కమిటీ పర్యటన

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు విశాఖపట్నంలో పర్యటిస్తుంది. కమిటీ ఛైర్మన్ సునిల్ దత్తాత్రేయ థాక్రే, ఇతర సభ్యులు ఇక్కడి రిఫైనరీలు, ఇతర ప్రాంతాలను సందర్శిస్తారు.

కుట్టుమిషన్ల కుంభకోణం పై విచారణ జరపాలి

▸▸ వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి


ఆర్డీవో భవానీశంకర్‌కు వినతి పత్రం అందిస్తున్న వైసీపీ మహిళా విభాగం సభ్యులు

మహారాణిపేట, మే6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం బీసీ మహిళల ఉపాధి కోసం కుట్టుమిషన్ల శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ పథకంలో సుమారు రూ.150 కోట్ల భారీ కుంభకోణం జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయని వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి అన్నారు. దీనిపై విచారణ జరపాలని మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆర్డీవో భవానీ శంకర్‌ను కలిసి, వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుంభకోణం ఆరోపణలపై విచారణ జరిపి అవినీతిని బయట పెట్టాలని, బీసీ మహిళలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పద్మావతి, శశికళ పీలా వెంకటలక్ష్మి, బంగారమ్మ, సునీత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు రామజోగయ్యశాస్త్రికి ఆత్రేయ పురస్కారం


రామజోగయ్య శాస్త్రి

డాబాగార్డెన్స్, మే 6 (ఆంధ్రజ్యోతి): మనసు కవి ఆచార్య ఆత్రేయ 104వ జయంతి సందర్భంగా ప్రముఖ సినీ రచయిత రామజోగయ్య శాస్త్రికి ఈ నెల 7న ఆత్రేయ పురస్కారం ప్రదానం చేస్తున్నా మని ఆత్రేయ స్మారక కళా పీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళీధర్ తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆత్రేయ రాసిన చిత్ర గీతాలతో న్యూ రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా నిర్వహణలో సంగీత విభావరి ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకటరావు, గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరవుతారని ఆయన వివరించారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా దండుబజార్

నిర్వహణను గాలికి వదిలేసిన అధికారులు

ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వ్యాపారులు


దుకాణాలు లేక వెలవెలబోతున్న దండుబజార్

మహారాణిపేట, మే 6 (ఆంధ్రజ్యోతి): వ్యాపారుల కోసం రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన దండుబజార్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. మహారాణిపేట 29వ వార్డులో ఉన్న దండుబజార్‌ను ఐదేళ్ల కిందట లక్షల రూపాయలు ఖర్చుచేసి అన్ని వసతులతో పునర్నిర్మించి వ్యాపారులకు అందించారు. చేపల వ్యాపారుల కోసం సుమారు 20కు పైగా బ్లాక్‌లు కట్టారు. కాలక్రమంలో చేపల వ్యాపారులు వీధులు, రోడ్ల మీద, ఇళ్ల వద్ద వ్యాపారం చేసుకోవడంతో బజారు బోసిపోయింది. కనీసం పట్టించుకునే వారే కనిపించలేదు. నిర్వహణ కొరవడడంతో చీకటి పడగానే మందుబాబులకు, డ్రగ్స్ తీసుకునే వారికి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అదే ప్రాంతంలో రోడ్డుకు అవతలి వైపు కొంతమంది బడ్డీలు ఏర్పాటుచేసుకుని మాంసం, కూరగాయల వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఆయా బడ్డీలను కూడా ఇతరులు ఆక్రమించుకుని, వ్యాపారులకు అద్దెకు ఇస్తున్నారు. ఈ బడ్డీలు కాలువను ఆక్రమించి ఏర్పాటు చేయడం వల్ల మురుగు నీటి ప్రవాహానికి అడ్డు పడ్డాయి. దీంతో నడి రోడ్డు మీదే మురుగునీరు ప్రవహిస్తోంది. వర్షం పడితే అడుగు పెట్టలేని పరిస్థితి ఎదురవుతోంది. రోడ్డు మీద బడ్డీలు పెట్టుకుని వ్యాపారాలు చేసుకునే వారికి దండుబజార్‌లో షాపులు ఏర్పాటు చేసి ఇస్తే సౌలభ్యంగా ఉంటుందని స్థానికులు సూచిస్తున్నారు. తద్వారా జీవీఎంసీకి కూడా ఆదాయం లభిస్తుందని చెబుతున్నారు. ఇదే సమయంలో మంగళవారం జోనల్ కమిషనర్ సహా అధికారులు వార్డులో పర్యటించడంతో వారికి దండు బజార్ పరిస్థితిని వివరించారు. ట్రాఫిక్‌కు అడ్డుగా రోడ్డు మీద ఉన్న బడ్డీలు తొలగించి దండుబజార్‌లోని దుకాణాలు కేటాయించాలని వారంతా కోరారు.


రోడ్డు పక్కన స్థలాలను ఆక్రమించి వెలసిన దుకాణాలు

'కార్మికుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది'



సమావేశంలో మాట్లాడుతున్న సీతంరాజు సుధాకర్

అల్లిపురం, మే 6 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని భారతీయ జనతా మజ్దూర్ సెల్ (బీజేఎంసీ) జాతీయ ఛైర్మన్ బిశ్వరామ్ చౌదరి, జాతీయ అధ్యక్షుడు అర్నబ్ చటర్జీ పేర్కొన్నారు. 34వ వార్డు అచ్చియ్యమ్మపేటలో మంగళవారం బీజేఎంసీ రాష్ట్ర శాఖ ఆత్మీయ సమావేశం, విశాఖ జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి, ఎన్టీఆర్ వైద్య సేవా ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేఎంసీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా కండేల శివగణేశ్, మహిళా అధ్యక్షురాలుగారాజ్యలక్ష్మికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్మికులకు మరిన్ని పథకాలు చేరువ చేసేందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేఎంసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, జనసేన నాయకులు దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించాలి

▸▸ టూ టౌన్ సీఐ ఎర్రంనాయుడు


వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ ఎర్రంనాయుడు, సిబ్బంది

డాబాగార్డెన్స్, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని టూ టౌన్ సీఐ ఎర్రంనాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, డీఆర్ఎం ఆఫీస్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి వాహనాల్లో తనిఖీలు చేశారు. వాహనదారులకు భద్రత, గంజాయి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తుల మీద నిఘా ఉంచామన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది సింహాచలం, రామారావు పాల్గొన్నారు.

నాడు రోజు కూలీలు.. నేడు ఇంజనీర్లు

... 5వ పేజీ తరువాయి

ఇస్తామని స్పష్టంచేశారు.

బయటకు రాని చందనోత్సవం వ్యయాలు

సింహగిరిపై ఉత్సవాల సందర్భంగా విద్యుద్దీపాల అలంకరణ ఖర్చుల్లో లక్షలాది రూపాయలు ఇంజనీరింగ్ విభాగం అడ్డగోలుగా మింగేస్తోంది. ఏటా చందనోత్సవాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. దేనికి ఎంత ఖర్చు అయిందో ఒక్క ఏడాది కూడా వెల్లడించలేదు. విలేకరులు అడిగినా ఇంకా తేలలేదు అని చెప్పడమే తప్ప ఎంత అంచనా వ్యయం అనుకున్నారు?, వాస్తవంగా ఎంత అయింది?, ఆదాయం ఎంత వచ్చింది?...అనే వివరాలు ఒక్క ఏడాదీ చెప్పలేదు. వీటిపై విజిలెన్స్ విచారణ జరిపిస్తే అవకతవకలు మరిన్ని వెలుగులోకి వస్తాయి.

రూ.3 కోట్ల డీల్!?

... 5వ పేజీ తరువాయి

కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలి. అక్కడి నుంచి వచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం కుదరదని కమిషనర్ చెబితే అంతా మిన్నకున్నారు. ఇప్పుడు కూడా అలాగే కమిషనర్ నిర్ణయం కోరాల్సి ఉంది. కానీ అటువంటిదేమీ లేకుండానే రాజకీయ ఒత్తిళ్లకు లొంగి పీఆర్‌సీ వర్తింపజేసేశారు. దీనిపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ప్రాణాలు తీస్తున్న వివాహేతర సంబంధాలు

... 5వ పేజీ తరువాయి

అనే అతను కొమ్మాదిలో తాను అద్దెకుండే ఇంట్లోనే ప్రియురాలిని చంపేసి మృతదేహాన్ని ప్లాస్టిక్ డ్రమ్ములో పెట్టి సీల్ చేశాడు. ఆరు నెలలు గడిచినా రుషి ఇంటికి రాకపోవడంతో యజమాని ఇంటిని శుభ్రం చేసే క్రమంలో ప్లాస్టిక్ డ్రమ్ముసీల్ తీసి చూసేసరికి మహిళ మృతదేహం కుళ్లిపోయి కనిపించింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేయగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళగా నిర్ధారించి, నిందితుడిని అరెస్టు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో జరిగిన ఇలాంటి ఉదంతాలు అనేకం ఉన్నాయి. వివాహేతర సంబంధాల కారణంగా హత్యలు పెరుగుతుండడం నగరవాసులతో పాటు పోలీస్ వర్గాలను సైతం ఆందోళనకు గురిచేస్తోంది.

విషం చిమ్మిన రాత్రికి ఐదేళ్లు

... 5వ పేజీ తరువాయి

సుదీర్ఘ పరిశోధన జరిపి ప్రమాదం జరిగిన ప్రదేశంలో చేపట్టాల్సిన చర్యలపై అనేక సూచనలు చేసింది. స్టైరిన్ ప్రభావం వల్ల ప్రజలకు సుదీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున తరచూ పరీక్షలు నిర్వహిస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని పేర్కొంది. అయితే సహాయక చర్యలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

నీరుగారిన ఆస్పత్రి నిర్మాణం ప్రతిపాదన

బాధితులకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణుల పరిశోధనలో తేలింది. ఈ క్రమంలో వెంకటాపురం గ్రామంలో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని గత ప్రభుత్వంలో నేతలు హామీ ఇచ్చినా నెరవేరలేదు.

కూటమి అధికారంలోకి వచ్చాక...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిత్తూరులోని శ్రీసిటీలో ఎల్జీ కెమికల్స్ సంస్థ పునఃప్రారంభమైంది. అందులో వెంకటాపురం గ్రామానికి చెందిన సుమారు 20 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. దీంతో పాటు ఎల్జీ బాధితులకు సుమారు రూ.60 కోట్లు పరిహారం అందేశారు.

బాధితులకు పరిహారం అందజేయాలి



ఎల్జీ విషవాయువు ఘటనలో బాధితులకు పరిహారం అందించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. గ్రామంలోని బాధితులను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం గోపాలపట్నంలోని పలు ప్రాంతాల వారికి పరిహారం అందజేశారు. ప్రస్తుతం ఘటన జరిగిన ఐదేళ్లు గడిచినా గ్రామానికి చెందిన 38 కుటుంబాలకు చెందిన 180 మందికి ఇంకా పరిహారం అందలేదు. ఆ రూ.10 వేలతో పాటు ఇటీవల ఎల్జీ సంస్థ అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు అందజేయాలి.

- ఎన్.శ్రీనివాసరావు, బాధితుల సంఘ కార్యదర్శి

చేపల బజార్‌లో మరుగుదొడ్ల శుభ్రతకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



చేపల మార్కెట్‌లో మరుగుదొడ్లను శుభ్రం చేస్తున్న జీవీఎంసీ పారిశుధ్య విభాగం సిబ్బంది

పెదవాల్తేరు, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 19వ వార్డు పెదజాలారిపేటలో గల చేపల మార్కెట్‌లో పరిశుభ్రతకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నెల 5న 'ఆంధ్రజ్యోతి'లో 'చేపల బజార్‌లో కనీస సౌకర్యాలు కరువు' శీర్షిన ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ అధికారులు స్పందించి బజార్‌లో మరుగుదొడ్లతో పాటు పరిసరాల శుభ్రతకు చర్యలు తీసుకున్నారు. మరుగుదొడ్లను పారిశుధ్యవిభాగం సిబ్బంది శుభ్రం చేశారు. దీంతో బజార్‌కు వచ్చే వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

యువతి అదృశ్యం

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ, అప్పుఘర్ ప్రాంతానికి చెందిన యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఎం.దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకోజీపాలెంలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న మారుపల్లి సంధ్య (24) ఈ నెల 3న విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. పలు చోట్ల వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో సోదరుడు వంశీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): దూర ప్రాంత ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచు కుని దువ్వాడ మీదుగా చర్లపల్లి, నహర్లగున్ మధ్య రానుపోను నాలుగు ట్రిప్పులు ప్రత్యేక రైళ్ల సర్వీసులను నడుపుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 07046 నంబరు గల రైలు ఈనెల 10 నుంచి 31వ తేదీ వరకు ప్రతి శనివారం ఉదయం 8.40 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి అదేరోజు రాత్రి 9.13 గంటలకు దువ్వాడ, సోమవారం సాయంత్రం 4.00 గంటలకు నహర్లగున్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07047 నంబరు గల రైలు ఈనెల 13 నుంచి జూన్ మూడోతేదీ వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 1.00 గంటలకు నహర్లగున్‌లో బయలుదేరి గురువారం ఉదయం 8.15 గంటలకు దువ్వాడ, రాత్రి 9.30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 16, వంకాయలు (తెలుపు)26, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 28, పచ్చిమిర్చి 24, కాకరకాయలు 34, బీరకాయలు 34, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 13, క్యారెట్ 28 దొండకాయలు 26, బంగాళదుంపలు 22, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 44, అల్లం (పాతది)46, బరబాటి 28, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 48, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 70, కీరదోస 32, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడదుంపలు 34, కంద 80, దేముడుచిక్కుడు 44, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనస పొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 18, మామిడిఅల్లం 56, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	130
లైవ్ ధర	150
విత్ స్కిన్	270
స్కిన్‌లెస్	280

జీవీఎంసీ వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి

» ఇంజనీరింగ్ అధికారులకు మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశం



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం/ వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ సొంత వాహనాలతోపాటు అద్దెప్రాతిపదికన వినియోగిస్తున్న వాటికీ తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటు చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు మెకానికల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాల నిర్వహణలో పారదర్శకతను పెంచడంద్వారా అనవసర వ్యయాలను తగ్గించేలక్ష్యంతో మెకానికల్, ప్రజారోగ్యవిభాగం అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షలో జీవీఎంసీకి వాహనాలు ఎన్ని, ఏ అధికారి ఎన్ని వినియోగిస్తున్నారు, జోన్ల వారీగా చెత్త తరలింపు వాహనాలు, బీచ్, రోడ్డు స్వీపింగ్, గెడ్డల్లో పూడికతీసే బాబ్‌కాట్‌లపై ఆరా తీశారు. అనవసర ఖర్చులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాలకు పెట్రోల్, డీజిల్ వినియోగంతోపాటు ఎక్కడకు తీసుకెళుతున్నారో డ్రైవర్ లాగ్‌బుక్‌లను తనిఖీ చేయడంతో పాటు జీపీఎస్ ద్వారా ట్రాక్ చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.శివప్రసాదరాజును ఆదేశించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రధాన గెడ్డలు, కాలువల్లో పూడికలను తొలగించేందుకు వీలుగా పరిశీలించాలని, తాను పరిశీలిస్తానన్నారు. చెత్తట్రాన్స్‌ఫర్ స్టేషన్ల వద్ద భద్రత దృష్ట్యా కాపలా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. నగరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఐ.నరేష్‌కుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్లు రమణమూర్తి, ఎస్ వర్మ, ఎస్ఈ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాలపై సమీక్ష

నగర వాసులకు తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన వనరుల ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు, ఏయే రిజర్వాయర్ నుంచి ఎంత నీరు సరఫరా అవుతోంది, ఎన్ని పంప్‌హౌస్‌ల ద్వారా అందిస్తున్నారో తెలుసుకున్నారు. నీటి సరఫరా నిర్వహణ ఖర్చులు అధికంగా ఉన్నందున, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల నుంచి పెండింగ్ చార్జీల వసూలుపై దృష్టి సారించాలని ఆదేశించారు. నీటి చౌర్యం లేకుండా బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, తాగునీటి పంప్‌హౌస్‌ల వద్ద పరిశుభ్రతతో పాటు, నిత్యం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కొత్తగా వేస్తున్న పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైపులైన్ల పనులు ఆలస్యమైనట్లు ఫిర్యాదులు వస్తున్నందున నెల రోజుల్లో పూర్తి చేయించాలని తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు కేవీఎన్.రవిని ఆదేశించారు. దీంతో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, దీనిపై అధికశాతం ఫిర్యాదుల వస్తున్నాయన్నారు. సచివాలయ కార్యదర్శులు నిత్యం వీధిదీపాలను పర్యవేక్షించాలన్నారు. బ్రిడ్జ్ అండ్ రూఫ్ సంస్థ సరిగా నిర్వహించకపోవడంపై సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేసి, చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ సంపత్‌కుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో జీవీఎంసీ తాగునీరు, ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఆనందం.. ఆహ్లాదం.. వ్యాయామం

» 15, 16 వార్డుల్లో పార్కుల ఆధునికీకరణపై సంతృప్తి » ఉదయం, సాయంత్రం వేళల్లో సందడిగా ఉద్యానవనాలు

వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులకు ఆనందం.. వృద్ధులకు ఆహ్లాదం.. యువకులకు వ్యాయామం ఒకేచోట లభిస్తే ఇంకేం కావాలి. సకుటుంబ సపరివారవరంగా కదలి వెళ్లే చిన్నపాటి పార్కు.. మన ఊరిలో మనకు అందుబాటులోనే ఉంది. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా 15, 16 వార్డుల్లోని పలు పార్కుల్లో వాకింగ్ ట్రాక్, చల్లని నీడ.. ఆహ్లాదకర గాలిని అందించే చెట్లు, చిన్నారులు సరదాగా గడిపేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలతో పాటు కుటుంబ సభ్యులు ఉదయం, సాయంత్రం పార్కుకు వచ్చి ఆటవిడుపు పొందుతున్నారు. ఉదయం పూట యువకులు, వృద్ధులు వాకింగ్ చేసేందుకు, వ్యాయామం చేసేందుకు అనువుగా, సాయంత్రం పూట చిన్నారులు, వృద్ధులు సేదతీరేందుకు, ఆడుకునేందుకు, సరదాగా గడిపేందుకు సులువుగా ఈ పార్కులు అన్ని విధాల తీర్చిదిద్దారు. పరిసర ప్రాంతాల వాసులంతా ఉదయం, సాయంత్రం పార్కులకు అధిక శాతం వస్తుండడంతో పార్కులు సందడిగా మారుతున్నాయి. పార్కుల్లో ఏర్పాట్లు బాగున్నాయంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పార్కులో వ్యాయామం చేస్తున్న యువకులు



ఆహ్లాదంగా ఉన్న పార్కు వాతావరణం

సముద్రంలోకి మురుగునీరు విడుదలపై ఫిర్యాదు



సముద్రంలోకి విడిచిపెడుతున్న మురుగు నీరు

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 19వ పరిధిలోని ఎంవీపీ కాలనీ అప్పుఘర్ లుంబినీ పార్కు సమీపంలో కొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన సాయి ఆసియన్ కారు వాషింగ్ సెంటర్ నుంచి మురుగు నీరు, శుద్ధి చేయని ఆయిల్ వ్యర్థాలను సముద్రంలోకి వదులుతున్నారంటూ జిల్లా కలెక్టరుకు మత్స్యకారుల యువజన సంక్షేమ సంఘం ఫిర్యాదు చేసింది. పరిశ్రమలు, నగరాలు, పట్టణాలు, ఇతరత్రా నివాస ప్రాంతాల నుంచి వెలువడే శుద్ధి చేయని వ్యర్థాల మురుగు నీరును సముద్రంలోకి విడిచిపెడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సీఆర్‌జెడ్ నిబంధనలు చెబుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే బోరు మోటారు ద్వారా భూగర్భ జలాలను ఇక్కడ తీయకూడదని, ఆ నిబంధనను కూడా ఇక్కడి వారు అతిక్రమిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అలాగే రహదారిపై ఫాస్ట్‌ఫుడ్ దుకాణాలు పెట్టి వ్యాపారం చేస్తున్నారని, దీనివల్ల బస్టాపులోని ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని సంఘం తరఫున తెడ్డు శంకర్రావు ఫిర్యాదు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు, జరిమానాలపై వాహనదారులకు అవగాహన



జరిమానాల గురించి వివరిస్తున్న పోలీసులు

మద్దిలపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చెల్లించాల్సిన జరినామాలపై పోలీసులు మంగళవారం మద్దిలపాలెం కూడలిలో పోలీసులు అవగాహన కల్పించారు. గతంలో హెల్మెట్ ధరించకుంటే రూ.130 జరిమానా ఉండేది. ఇప్పుడు రూ.వెయ్యి జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ద్విచక్రవాహనదారులకు అర్థమయ్యేటట్లు వివరించారు. నిబంధనల అతిక్రమణకు చెల్లించాల్సిన జరిమానాల వివరాలను చార్ట్ రూపంలో పోలీస్ అవుట్‌పోస్ట్ వద్ద ప్రదర్శించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు చార్ట్‌లు చూపించి ఏ నిబంధనను అతిక్రమిస్తే ఎంత జరిమానా చెల్లించాలో చూపించి మరీ అవగాహన కల్పించారు. మీ రక్షణ కోసం హెల్మెట్ ధరించాలని, లేదంటే జేబులకు చిల్లు తప్పదని హెచ్చరించారు. జరిమానాలు భారీగా పెరిగాయని, తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు.

కల్చరల్ హబ్‌గా నగరం

» విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన కూచిపూడి నృత్య చిన్నారులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

విశాలాక్షినగర్, మే 6 (ఆంధ్రజ్యోతి) : విశాఖ నగరం కల్చరల్ హబ్‌గా మారుతోందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణయాదవ్ అన్నారు. విశాలాక్షినగర్ రెవెన్యూ పార్కులో నగరానికి చెందిన చందన డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు గత ఏడాది బృంద నాట్యంలో 'గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అచీవర్స్ మీట్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హైదరాబాద్‌లోకి చెందిన భరత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గచ్చిబౌలీ స్టేడియం వేదికగా గత ఏడాది డిసెంబర్‌లో 4219 మంది ఒకేసారి బృంద నాట్యం చేసిన సంగతి విదితమే. ఈ బృందంలో నగరానికి చెందిన చందన డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు 51 మంది పాల్గొన్నారు. బృంద నాట్యాన్ని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ టీమ్ గుర్తించి అవార్డులు, పతకాలను విద్యార్థులకు ప్రదానం చేసింది. ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చందన డ్యాన్స్ అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ కూచిపూడి నాగచందన ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ పార్కులో మంగళారం కళాకారులను అభినందిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు తర్ఫీదునిస్తూ అరుదైన రికార్డు సాధించిన అకాడమీ నిర్వాహకులకు అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, కార్పొరేటర్ స్వాతిదాస్, సదరన్ విద్యా సంస్థల ప్రతినిధి పొన్నం సతీష్, విశాలాక్షినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన కోన తాతారావు



మంత్రి అచ్చెన్నాయుడికి పుష్పగుచ్చం అందజేస్తున్న 'కోన'

గాజువాక, మే 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన కోన తాతారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళంలో క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తాతారావు పుష్పగుచ్చం అందజేశారు. సహకార శాఖకు మంచిపేరు తెచ్చేందుకు కృషి చేయాలని ఆయనకు మంత్రి సూచించారు. ఈ నెల 9న నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో తాను బాధ్యతలు స్వీకరించనున్నట్టు ఈ సందర్భంగా కోన తాతారావు తెలిపారు.

మరణించిన జీవీఎంసీ ఉద్యోగి భార్యకు బీమా సొమ్ము అందజేత

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ప్రజారోగ్య విభాగంలో కార్మికుడిగా పని చేస్తూ మరణించిన కిలాని గవరరాజు భార్య వరలక్ష్మికి బీమా కింద వచ్చిన మొత్తానికి చెక్కుని మేయర్ పీలా శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. మృతిచెందిన కార్మికుడు కిలాని గవరరాజు జీవీఎంసీ నాన్ పీహెచ్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం కలిగి ఉన్నారు. అనారోగ్యంతో రాజు ఇటీవల మృతి చెందడంతో సొసైటీ బీమా కింద రూ.2.83 లక్షలు పరిహారం వచ్చింది. దీంతో ఆమొత్తాన్ని సొసైటీ అధ్యక్షుడు వీవీవామనరావు, ట్రెజరర్ బి.తాతారావు, సొసైటీమేనేజర్ యర్రా ప్రసాదరావు సమక్షంలో మేయర్ వరలక్ష్మికి అందజేశారు.



మరణించిన జీవీఎంసీ ఉద్యోగి భార్యకు చెక్కు అందజేసిన మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖ మేయర్‌ను కలిసిన ఏపీ ఫెర్వాస్ కార్యవర్గ సభ్యులు



మేయర్ పీలా శ్రీనివాసరావుకు అభినందనలు తెలుపుతున్న ఏపీ ఫెర్వాస్ ప్రతినిధులు

వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుని మంగళవారం జీవీఎంసీలో ఆయన చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య (ఏపీఫెర్వాస్) కార్యవర్గ సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఫెర్వాస్ సమాఖ్య సభ్యులు నగరానికి సంబంధించిన అనేక సమస్యల గురించి మేయర్‌తో చర్చించారు. సమాఖ్య గత 9 సంవత్సరాలకు పైగా నగర పర్యావరణానికి చేసిన కృషిని మేయర్‌కు వివవించారు. ప్రతీ ఏటా జరిగే స్వచ్ఛసర్వేక్షణ పోటీలలో విశాఖకు ఉత్తమ ర్యాంకు రావడానికి ఏపీఫెర్వాస్‌లోని కాలనీ సంఘాలు ఎంతో కృషి చేశాయని తెలిపారు. ప్రస్తుతం విశాఖ నగరంలో గాజువాక నుంచి మధురవాడ వరకు ఉన్న 6 జోన్లలో ఏపీ ఫెర్వాస్‌కు సుమారు 150 కాలనీ సంక్షేమ సంఘాలు ఉన్నాయని, ఇవి కాక విజయవాడ, గుంటూరు, కాకినాడ తదితర నగరాల్లో కూడా సమాఖ్య శాఖలు ఉన్నాయని మేయర్‌కు తెలియజేశారు. మేయర్‌ను కలిసిన వారిలో ఏపీ ఫెర్వాస్ సభ్యులు ఉదయ్ శీర్షమే, కేఎస్ఆర్ మూర్తి, ఎం.దుర్గాప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, పి.రామారావు, కర్రి శేషగిరిరావు, ఆర్.ఐ.రత్నకుమార్, పి.లచ్చిరాజు, బి.మాధవరావు పాల్గొన్నారు.

పార్కులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పార్కు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఒకటో సెక్టరు నేతాజీనగర్ పార్కులో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ నిధులు రూ. 19 లక్షలతో చేపట్టనున్న రహదారులు, ఆర్చి, ఇతర మరమ్మతులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చోడె పట్టాభిరాం, కాళ్ల శంకర్, స్థానిక నాయకులు, పలువురు జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ ఏర్పాటు



వాటర్ కూలర్ ప్రారంభిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, మే 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖపట్నం డిపోలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు మంగళవారం ప్రారంభించారు. ఆర్టీసీ కార్మికులకు, ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో విజయవాడ దుర్గా ఆటోమోటివ్ సంస్థ ఈ వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేసింది. దీనిని ప్రారంభించిన ఆర్ఎం మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకునిఆర్టీసీ కార్మికులు, ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రీజియన్‌లోని అన్ని డిపోలు, కాంప్లెక్సుల్లో చల్లని తాగునీరు అందుబాటులో ఉంచామన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర థీమ్ 'బీట్ ద హీట్' కార్యక్రమంలో భాగంగా వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. డిపో మేనేజర్ కె.గంగాధరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ, ఆర్టీసీ సూపర్ వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురికినీరు

» దుర్గంధంతో స్థానికుల ఇబ్బందులు



మ్యాన్ హోల్ నుంచి లీక్ అవుతున్న మురుగునీరు

ఆరిలోవ. మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 11వ వార్డులోని బాలాజీనగర్ దుర్గాలమ్మ గుడి సమీపంలోగల ప్రధాన రహదారిలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ నుంచి మురికి నీరు లీకవుతోంది. దీంతో తీవ్ర దుర్గంధం వెలజల్లుతుండడంతో భరించలేకపోతున్నామంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పైపులైన్‌కు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గెస్ట్ లెక్చరర్స్‌కు నెలవారీ జీతాల చెల్లింపునకు చర్యలు

ప్రభుత్వంతో చర్చిస్తామని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న అతిథి అధ్యాపకులు

వెంకోజీపాలెం,మే 6 (ఆంధ్రజ్యోతి) : ప్రతి నెలా జీతాలు వచ్చేలా ప్రభుత్వంతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని గెస్ట్ లెక్చరర్స్ (అతిథి అధ్యాపకులు)కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయనను అతిథి అధ్యాపకుల సంఘం సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. అతిథి అధ్యాపకులకు నెలవారీగా జీతాలు ఇప్పించాలని కోరారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, జేఎన్టీయూ (కాకినాడ), ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలు ఇప్పటికే అతిథి అధ్యాపకులకు నెలవారీ జీతాలు ఇస్తూ ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే యూజీసీ నిబంధనలు కూడా అతిథి అధ్యాపకులకు అమలు చేయాలని ఆదేశాలు కూడా ఇవ్వటం జరిగిందన్నారు. ఏయూ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అతిథి అధ్యాపకులకు నెలవారీ జీతాలు ఇచ్చి పండుగ వాతావరణం కల్పించాలని సభ్యులు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సభ్యులు డాక్టర్ ఎం.సురేష్‌మీనన్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ దాస్, డాక్టర్ త్రినాథ్, డాక్టర్ సిరీష్, సురేంద్ర, గిరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి'


మాట్లాడుతున్న మూర్తియాదవ్

సీతంపేట, మే 6 (ఆంధ్రజ్యోతి) : పర్యాటక శాఖ ప్రసాద్ పథకం నిధుల దుర్వినియోగం కారణంగా సింహాచలం దేవస్థానంలో విషాదం నెలకొందని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. అంతర్లీన ప్రాజెక్టు అవకతవకలు, జీవీఎంసీ దాని అనుబంధ జి20, స్మార్ట్ సిటీస్ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రధాన విజిలెన్స్ కమిషనర్‌కు, రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి టూరిజం మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రసాద్ పథకానికి సంబంధించి పర్యాటక శాఖ సివిల్ పనుల కోసం విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై తక్షణ విచారణచేపట్టాలన్నారు. సింహాచలం దేవస్థానలంలో గోడ కూలి పోయిన ఘటనలో ఏడుగురు మృతి చెందారని, అధికార అనుమ తులు లేకుండా ఆలయ మాస్టర్ ప్లాన్‌ను ఉల్లఘించి ఈ నిర్మాణం చేపట్టారన్నారు.

యుద్ధం వస్తే దేశానికి అండగా నిలుద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్ కుమార్

సీతంపేట, మే 6 (ఆంధ్రజ్యోతి): భారత్- పాకిస్తాన్ యుద్ధం జరిగితే ప్రతి భారతీయుడు దేశానికి అండగా నిలవాలని, ఇది మనందరి దేశభక్తిని చాటిచెప్పే అద్భుత అవకాశమని కర్షకదేవోభవ జాతీయ అధ్యక్షుడు ఆడారి కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం జరగనున్న మాక్ డ్రిల్‌కు మద్దతుగా ద్వారకానగర్‌లో గల పౌర గ్రంథాలయంలో మంగళవారం పలు స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, వైద్య విద్యార్థులు, బోధి ధర్మ యుద్ధ కళాక్షేత్రం విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం వస్తే మన సైనికులు యుద్ధభూమిలో ప్రత్యక్షంగా పోరాడితే వారికి ప్రతి ఒక్క పౌరుడు అండగా నిలవాలన్నారు. డాక్టర్ జయంతి రమేష్, డాక్టర్ శ్రీవల్లి, తిలక్, శ్రీదేవి, వెంకటరావు, చిరంజీవిరావు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సింగాలమ్మ పండుగ

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 45వ వార్డు సింగాలమ్మపురంలో సింగమాంబ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామున అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. నేషనల్ పోర్టు ట్రస్ట్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు, కమిటీ ప్రతినిధులు అమ్మోరు, లక్ష్మణరావు, పైడిరాజు, సురేష్, ఆనంద్,.రాజు దర్శించుకున్నారు.

రైల్వేలో ఉత్తమ సేవకులకు సత్కారం


సత్కారం పొందిన రైల్వే ఉద్యోగులతో డీఆర్ఎం లలిత్ బొహ్రా, ఇతర అధికారులు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో అప్రమత్తత, చిత్తశుద్ధి పాటించి ఆదర్శనీయమైన సేవలందించిన వాల్తేరు రైల్వే ఉద్యోగులను డీఆర్ఎం లలిత్ బొహ్రా మంగళవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాలలోని ఉద్యోగులు అసాధారణ ప్రతిభతో విధులు నిర్వహించి, డివిజన్ పురోభివృద్ధికి కృషిచేయడం ఆనందదాయకమన్నారు. డీఆర్ఎం సత్కరించిన వారిలో అరకు సెక్షన్ ట్రాక్ మెయింటైనర్ కిలో సీతన్న, గూడ్స్ రైలు లోకో పైలట్లు డి.రాజమోహనరావు, ఎ.రామకృష్ణ, కె.రాజశేఖర్, గౌరీ శంకర్ కోతలి, అసిస్టెంట్ లోకో పైలట్ కె.రవికుమార్, స్టేషన్ మాస్టర్ కశంపూడి రాజశేఖర్, సీనియర్ ట్రయిన్ మేనేజర్లు ద్వారంపూడి సంతోష్, పైడి నాయుడు, పాయింట్స్ మేన్ ఎ.సన్యాసిరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు మనోజ్ కుమార్ సాహు, ఇ.శాంతారామ్, సీనియర్ డీవో ఎంకే సాహులతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

శోధన- పరిశోధన వ్యాసావళి ఆవిష్కరణ

ఆచార్య బాలమోహన్‌దాస్ రచనలను అభివర్ణించిన వక్తలు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కేసీ రెడ్డి తదితరులు

సీతమ్మధార, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి, గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య బాల మోహన్‌దాస్ రచించిన శోధన-పరిశోధన వ్యాసావళిని మంగళవారం ఆవిష్కరించారు. బుల్లయ్య కళాశాలలో గల గాంధీ సెంటర్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రానికి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పూర్వ కులపతి ప్రొఫెసర్ కేసీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య బాలమోహన్ దాస్ నేటి సమాజానికి చాలా అవసరమైన ఆలోచనాపరుడు, తత్వవేత్తగా పేర్కొన్నారు. బుల్లయ్య కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్, డాక్టర్ అండాళ్ అమ్మిశెట్టి, శ్రావణ్ షిప్పింగ్ ఎండీ డాక్టర్ సాంబశివరావు, కుమార్ రాజా ప్రాజెక్ట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.కుమార్ రాజా, లీడర్ దిన పత్రిక ఎడిటర్ వీవీ రమణమూర్తి, విశాఖ సంస్కృతి సంపాదకుడు సన్యాసిరావు తదితరులు ఆచార్య దాస్ రచనలను అభివర్ణించారు. రాజా కళాశాల మాజీ ఆంగ్ల విభాగాధిపతి వినయభూషణరావు ఈ సంకలనాన్ని సమీక్షించారు. ఈ వ్యాసాలు గురువు, శిష్యుల మధ్య చిరకాల బంధానికి సాక్ష్యంగా నిలిచాయన్నారు. ఆచార్య బాల మోహన్‌దాస్ తన స్పందన తెలుపుతూ ప్రచురణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను అంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ సెంటర్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ కేవీఎస్ మూర్తి, వి.సత్యవతి, పలువురు సాహితీవేత్తలు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

'సకాలంలో విద్యార్థులకు కిట్లు పంపిణీకి ఏర్పాట్లు'


స్టాక్ పాయింట్ పరిశీలిస్తున్న జయలక్ష్మి

కంచరపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు ఈ ఏడాది పంపిణీ చేయనున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను సకాలంలో అందించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఇన్‌చార్జి అధికారిణి జయలక్ష్మి తెలిపారు. గోపాలపట్నంలోని మండల వనరుల కేంద్రంలో గల స్టాక్ పాయింట్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్లకు వస్తున్న కిట్లు, వాటిని భద్రపరుస్తున్న గదులను పరిశీలించారు. అన్ని మండల కార్యాలయాలకు సకాలంలో ఇవి రానున్నాయన్నారు. అనం తరం వీటి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో డి. దివాకర్, సమగ్ర శిక్ష సీఎంవో దేముడు బాబు, మండల సీఆర్పీలు పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో పరదేశమ్మ జాతర


జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : తాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీతో పాటు పరిసర ప్రాంత ప్రజల ఆరాధ్య దేవత పరదేశమ్మ జాతర ఈ నెల 19, 20 తేదీల్లో అత్యంత ఘనంగా జరగనుందని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దాడి శ్రీనివాసరావు, కోరాడ సత్య శివరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆలయ ఆవరణలో కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 13వ తేదీ మంగళవారం అమ్మవారికి 10,001 బిందెలతో జలాభిషేకం, 19న తొలేళ్ల ఉత్సవం, 20న అమ్మ వారి ప్రధాన పండుగ జరపనున్నామన్నారు. ఏటా జరిగే ఈ వేడుకకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీసంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బోర వెంకటరెడ్డి, కోశాధికారి జీరు శ్రీనివాసరెడ్డి, ఆడిటర్ మొల్లేటి వెంకట అప్పారావు, ఆలయ పూజారి అనిల్, మాజీ కార్యదర్శి జీఆర్‌కే రాజు, ఆలయ ప్రతినిధులు సీరపు శ్రీను, నూనెల పోలారావు, సదరం కనక రాజు, డీవీ అప్పారావు, పోలారెడ్డి, ఆర్‌వీ రమణ పాల్గొన్నారు.

ఘనంగా అనంతుడి ఆలయ శిఖర ప్రతిష్ఠ


అనంత పద్మనాభస్వామి ఆలయంలో అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తు పూజ చేస్తున్న వేదపండితులు

పద్మనాభం, మే 6 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని ఆలయ మహా సంప్రోక్షణ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాన్ని రెండో రోజైన మంగళవారం కూడా అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. దేవస్థానం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పి.సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనం, అజస్ర దీపారాధన, రుత్విక్ వరణం, వాస్తు పూజ, హోమం తదితర కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం అగ్ని మధనం, అగ్ని ప్రతిష్ఠాపనం, హోమాలను జరిపారు. ఈవో నానాజీ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

ఫైరింగ్‌లో రాణించిన ఉన్నత పాఠశాల క్యాడెట్లు


ఫైరింగ్ చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జూనియర్ వింగ్, జూనియర్ డివిజన్ ఫైరింగ్ పోటీల్లో 26వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీలో గల జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్లు అద్భుతంగా రాణించారని చీఫ్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎంఎస్‌వీ విశ్వనాథం తెలిపారు. విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్‌లో ఈ నెల నాలుగో తేదీ నుంచి ప్రారంభమైన క్యాంప్‌నకు ఉత్తరాంధ్ర నుంచి 554 మంది ఎన్‌సీసీ విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీరిలో మంగళవారం 106 మందికి ఫైరింగ్ నిర్వహించగా, తమ పాఠశాల విద్యార్థులు అందులో చక్కని ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు.

చర్లపల్లి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): దూర ప్రాంత ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచు కుని దువ్వాడ మీదుగా చర్లపల్లి, నహర్లగున్ మధ్య రానుపోను నాలుగు ట్రిప్పులు ప్రత్యేక రైళ్ల సర్వీసులను నడుపుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 07046 నంబరు గల రైలు ఈనెల 10 నుంచి 31వ తేదీ వరకు ప్రతి శనివారం ఉదయం 8.40 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి అదేరోజు రాత్రి 9.13 గంటలకు దువ్వాడ, సోమవారం సాయంత్రం 4.00 గంటలకు నహర్లగున్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07047 నంబరు గల రైలు ఈనెల 13 నుంచి జూన్ మూడోతేదీ వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 1.00 గంటలకు నహర్లగున్‌లో బయలుదేరి గురువారం ఉదయం 8.15 గంటలకు దువ్వాడ, రాత్రి 9.30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.

రేపటి నుంచి కేంద్ర స్టాండింగ్ కమిటీ పర్యటన

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు విశాఖపట్నంలో పర్యటిస్తుంది. కమిటీ చైర్మన్ సునిల్ దత్తాత్రేయ ధాక్రే, ఇతర సభ్యులు ఇక్కడి రిఫైనరీలు, ఇతర ప్రాంతాలను సందర్శిస్తారు.

అప్పన్న ఆర్జిత సేవలు రద్దు

సమాచారం లేక భక్తుల ఇక్కట్లు

సింహాచలం, మే 6 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో జరగాల్సిన ఆర్జిత సేవలు రద్దు అయ్యాయనే సమాచారం లేకపోవడంతో పలువురు భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రతిరోజు జరిగే సహస్రనామ తులసీ దళార్చన, గరుడసేవ, నిత్య కల్యాణం వంటి పలు ఆర్జిత సేవలను మంగళవారం ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన తిరుమగనార్ తిరునక్షత్ర పూజల కారణంగా వైదికులు రద్దు చేశారు. అయితే ఈ విషయంపై అటు ప్రజా సంబంధాల విభాగ అధికారులకు కానీ పత్రికలకు గానీ ఆలయ అధికారుల నుంచి సమాచారం అందలేదు. దీంతో నగరానికి చెందిన కొంతమంది భక్తులు మంగళవారం ఉదయం పీఆర్వో కార్యాలయంలో సేవల టికెట్ల కొనుగోలుకు యత్నించగా ఆయా సేవలు రద్దయినట్టు సిబ్బంది బదులిచ్చారు. దీంతో వారు ముందస్తు సమాచారం లేకుండా సేవలను ఎలా రద్దు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆలయ ప్రధాన అర్చకున్ని ప్రశ్నించగా.. ఆయా ఆర్జిత సేవల రద్దు విషయాన్ని అధికారులకు ఎప్పుడో చెప్పామని బదులిచ్చారు. ఇటువంటి సమాచార లోపం అప్పన్న ఆలయంలో తరచూ జరుగుతుండడం శోచనీయం.

జీవీఎంసీ వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి: మేయర్


అధికారులతో సమీక్షిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం/ వెంకోజీపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ సొంత వాహనాలతోపాటు అద్దెప్రాతిపదికన వినియోగిస్తున్న వాటికీ తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటుచేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు మెకానికల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాల నిర్వహణలో పారదర్శకతను పెంచడంద్వారా అనవసర వ్యయాలను తగ్గించేలక్ష్యంతో మెకానికల్, ప్రజారోగ్యవిభాగం అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షలో జీవీఎంసీకి వాహనాలు ఎన్ని, ఏ అధికారి ఎన్ని వినియోగిస్తున్నారు, జోన్లవారీగా చెత్త తరలింపు వాహనాలు, బీచ్, రోడ్డు స్వీపింగ్, గెడ్డల్లో పూడిక తీసే బాబ్‌కాట్‌లపై ఆరా తీశారు. అనవసర ఖర్చులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాలకు పెట్రోల్, డీజిల్ వినియోగంతో పాటు ఎక్కడకు తీసుకెళుతున్నారో డ్రైవర్ లాగ్‌బుక్‌లను తనిఖీ చేయడంతో పాటు జీపీఎస్ ద్వారా ట్రాక్ చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.శివప్రసాదరాజును ఆదేశించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రధాన గెడ్డలు, కాలువల్లో పూడికలను తొలగించేందుకు వీలుగా పరిశీలించాలని, తాను పరిశీలిస్తానన్నారు. చెత్తట్రాన్స్‌ఫర్ స్టేషన్ల వద్ద భద్రత దృష్ట్యా కాపలా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. నగరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఐ.నరేష్‌కుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్లు రమణమూర్తి, ఎస్‌వర్మ, ఎస్‌ఈ గోవిందరావుపాల్గొన్నారు.

నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాలపై సమీక్ష

నగర వాసులకు తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన వనరుల ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు, ఏయే రిజర్వాయర్ నుంచి ఎంత నీరు సరఫరా అవుతోంది, ఎన్ని పంప్‌హౌస్‌ల ద్వారా అందిస్తున్నారో తెలుసుకున్నారు. నీటి సరఫరా నిర్వహణ ఖర్చులు అధికంగా ఉన్నందున, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల నుంచి పెండింగ్ చార్జీల వసూలుపై దృష్టి సారించాలని ఆదేశించారు. నీటి చౌర్యం లేకుండా బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, తాగునీటి పంప్‌హౌస్‌ల వద్ద పరిశుభ్రతతో పాటు, నిత్యం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. కొత్తగా వేస్తున్న పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైపులైన్ల పనులు ఆలస్యమైనట్లు ఫిర్యాదులు వస్తున్నందున నెల రోజుల్లో పూర్తి చేయించాలని తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు కేవీఎస్.రవిని ఆదేశించారు. దీంతో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, దీనిపై అధికశాతం ఫిర్యాదుల వస్తున్నాయన్నారు. సచివాలయ కార్యదర్శులు నిత్యం వీధిదీపాలను పర్యవేక్షించాలన్నారు. బ్రిడ్జ్ అండ్ రూఫ్ సంస్థ సరిగా నిర్వహించకపోవడంపై సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేసి, చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ సంపత్‌కుమార్‌ను ఆదేశించారు. సమావేశంలో జీవీఎంసీ తాగునీరు, ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

నాడు రోజు కూలీలు.. నేడు ఇంజనీర్లు

... 5వ పేజీ తరువాయి

ఇస్తామని స్పష్టంచేశారు.

బయటకు రాని చందనోత్సవం వ్యయాలు

సింహగిరిపై ఉత్సవాల సందర్భంగా విద్యుద్దీపాల అలంకరణ ఖర్చుల్లో లక్షలాది రూపాయలు ఇంజనీరింగ్ విభాగం అడ్డగోలుగా మింగేస్తోంది. ఏటా చందనోత్సవాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. దేనికి ఎంత ఖర్చు అయిందో ఒక్క ఏడాది కూడా వెల్లడించలేదు. విలేకరులు అడిగినా ఇంకా తేలలేదు అని చెప్పడమే తప్ప ఎంత అంచనా వ్యయం అనుకున్నారు?, వాస్తవంగా ఎంత అయింది?, ఆదాయం ఎంత వచ్చింది?...అనే వివరాలు ఒక్క ఏడాదీ చెప్పలేదు. వీటిపై విజిలెన్స్ విచారణ జరిపిస్తే అవకతవకలు మరిన్ని వెలుగులోకి వస్తాయి.

రూ.3 కోట్ల డీల్!?

... 5వ పేజీ తరువాయి

కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలి. అక్కడి నుంచి వచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం కుదరదని కమిషనర్ చెబితే అంతా మిన్నకున్నారు. ఇప్పుడు కూడా అలాగే కమిషనర్ నిర్ణయం కోరాల్సి ఉంది. కానీ అటువంటిదేమీ లేకుండానే రాజకీయ ఒత్తిళ్లకు లొంగి పీఆర్‌సీ వర్తింపజేసేశారు. దీనిపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ప్రాణాలు తీస్తున్న వివాహేతర సంబంధాలు

... 5వ పేజీ తరువాయి

అనే అతను కొమ్మాదిలో తాను అద్దెకుండే ఇంట్లోనే ప్రియురాలిని చంపేసి మృతదేహాన్ని ప్లాస్టిక్ డ్రమ్ములో పెట్టి సీల్ చేశాడు. ఆరు నెలలు గడిచినా రుషి ఇంటికి రాకపోవడంతో యజమాని ఇంటిని శుభ్రం చేసే క్రమంలో ప్లాస్టిక్ డ్రమ్మునీల్ తీసి చూసేసరికి మహిళ మృతదేహం కుళ్లిపోయి కనిపించింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేయగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళగా నిర్ధారించి, నిందితుడిని అరెస్టు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో జరిగిన ఇలాంటి ఉదంతాలు అనేకం ఉన్నాయి. వివాహేతర సంబంధాల కారణంగా హత్యలు పెరుగుతుండడం నగరవాసులతో పాటు పోలీస్ వర్గాలను సైతం ఆందోళనకు గురిచేస్తోంది.

విషం చిమ్మిన రాత్రికి ఐదేళ్లు

... 5వ పేజీ తరువాయి

సుదీర్ఘ పరిశోధన జరిపి ప్రమాదం జరిగిన ప్రదేశంలో చేపట్టాల్సిన చర్యలపై అనేక సూచనలు చేసింది. స్టైరిన్ ప్రభావం వల్ల ప్రజలకు సుదీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున తరచూ పరీక్షలు నిర్వహిస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని పేర్కొంది. అయితే సహాయక చర్యలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

నీరుగారిన ఆస్పత్రి నిర్మాణం ప్రతిపాదన

బాధితులకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణుల పరిశోధనలో తేలింది. ఈ క్రమంలో వెంకటాపురం గ్రామంలో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని గత ప్రభుత్వంలో నేతలు హామీ ఇచ్చినా నెరవేరలేదు.

కూటమి అధికారంలోకి వచ్చాక...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిత్తూరులోని శ్రీసిటీలో ఎల్జీ కెమికల్స్ సంస్థ పునఃప్రారంభమైంది. అందులో వెంకటాపురం గ్రామానికి చెందిన సుమారు 20 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. దీంతో పాటు ఎల్జీ బాధితులకు సుమారు రూ.60 కోట్లు పరిహారం అందేశారు.

బాధితులకు పరిహారం అందజేయాలి



ఎల్జీ విషవాయువు ఘటనలో బాధితులకు పరిహారం అందించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. గ్రామంలోని బాధితులను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం గోపాలపట్నంలోని పలు ప్రాంతాల వారికి పరిహారం అందజేశారు. ప్రస్తుతం ఘటన జరిగిన ఐదేళ్లు గడిచినా గ్రామానికి చెందిన 38 కుటుంబాలకు చెందిన 180 మందికి ఇంకా పరిహారం అందలేదు. ఆ రూ.10 వేలతో పాటు ఇటీవల ఎల్జీ సంస్థ అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు అందజేయాలి.

- ఎన్.శ్రీనివాసరావు, బాధితుల సంఘ కార్యదర్శి

కుట్టుమిషన్ల కుంభకోణం పై విచారణ జరపాలి

▸▸ వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి


ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న నేతలు

మహారాణిపేట, మే6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం బీసీ మహిళల ఉపాధి కోసం కుట్టుమిషన్ల శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ పథకంలో సుమారు రూ.150 కోట్ల భారీ కుంభకోణం జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయని వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి అన్నారు. దీనిపై విచారణ జరపాలని మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆర్డీవో భవానీ శంకర్‌ను కలిసి, వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుంభకోణం ఆరోపణలపై విచారణ జరిపి అవినీతిని బయట పెట్టాలని, బీసీ మహిళలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పద్మావతి, శశికళ పీలా వెంకటలక్ష్మి, బంగారమ్మ, సునీత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు రామజోగయ్యశాస్త్రికి ఆత్రేయ పురస్కారం

డాబాగార్డెన్స్, మే 6 (ఆంధ్రజ్యోతి): మనసు కవి ఆచార్య ఆత్రేయ 104వ జయంతి సందర్భంగా ప్రముఖ సినీ రచయిత రామజోగయ్య శాస్త్రికి ఈ నెల 7న ఆత్రేయ పురస్కారం ప్రదానం చేస్తున్నా మని ఆత్రేయ స్మారక కళాపీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళీధర్ తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆత్రేయ రాసిన చిత్ర గీతాలతో న్యూ రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా నిర్వహణలో సంగీత విభావరి ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకటరావు, గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరవుతారని ఆయన వివరించారు.

'కార్మికుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది'



సమావేశంలో మాట్లాడుతున్న సీతంరాజు సుధాకర్

అల్లిపురం, మే 6 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని భారతీయ జనతా మజ్దూర్ సెల్ (బీజేఎంసీ) జాతీయ చైర్మన్ బిశ్వరామ్ చౌదరి, జాతీయ అధ్యక్షుడు అర్నబ్ చటర్జీ పేర్కొన్నారు. 34వ వార్డు అచ్చియ్యమ్మపేటలో మంగళవారం బీజేఎంసీ రాష్ట్ర శాఖ ఆత్మీయ సమావేశం, విశాఖ జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి, ఎన్టీఆర్ వైద్య సేవా చైర్మన్ సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేఎంసీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా కండేల శివగణేశ్, మహిళా అధ్యక్షురాలుగారాజ్యలక్ష్మికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్మికులకు మరిన్ని పథకాలు చేరువ చేసేందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేఎంసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, జనసేన నాయకులు దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించాలి

▸▸ టూ టౌన్ సీఐ ఎర్రంనాయుడు


వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ ఎర్రంనాయుడు, సిబ్బంది

డాబాగార్డెన్స్, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని టూ టౌన్ సీఐ ఎర్రంనాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, డీఆర్ఎం ఆఫీస్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి వాహనాల్లో తనిఖీలు చేశారు. వాహనదారులకు భద్రత, గంజాయి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తుల మీద నిఘా ఉంచామన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది సింహాచలం, రామారావు పాల్గొన్నారు.



వేసిన చిత్రాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

బాలలకు చిత్రలేఖనం పోటీలు

పెదగంట్యాడ, మే 6 (ఆంధ్రజ్యోతి): వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం బాలలకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి వీవీ రమణ, రీసోర్స్ పర్సన్ నరేశ్ ఈ పోటీలను పర్యవేక్షించారు. విజేతలకు శిబిరం ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని రమణ తెలిపారు.

మల్కాపురం శాఖా గ్రంథాలయంలో..

మల్కాపురం: చదువు వల్ల సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిసుందని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. ఇక్కడి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు. చదువు వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని.. తద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. అనంతరం వాతావరణ కాలుష్య నివారణ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి అజేయ్‌కుమార్, మహిళా నాయకురాలు జగదాంబ, ఎన్ఎస్ఎస్ వలంటరీ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

గాజువాక గ్రంథాలయంలో..

గాజువాక: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం కథలు చెప్పడం, చదివించడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులకు చూపించి ఏ పోటీ పరీక్షలకు ఎలాంటి పుస్తకాలు ఉపయోగపడతాయి, ఏ పుస్తకంలో ఏఏ అంశాలు ఉంటాయో గ్రంథాలయాధికారి బి.చంద్రకళ వివరించారు. వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హులందరికీ 'అన్నదాత సుఖీభవ'

పెందుర్తి, మే 6 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతి రైతు కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందించనున్నది. ఈ మేరకు మండలంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు వ్యవసాయ అధికారులు స్థానిక వ్యవసాయాధికార కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అర్హులైన రైతులను ఎంపిక చేసి వారి బ్యాంకు ఖాతాకు సహాయం కింద నగదు జమ చేస్తామని వ్యవసాయాధికారి టి.దుర్గాప్రసాద్ తెలిపారు. అందువల్ల అర్హులైన రైతులందరూ గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ లింకుతో కూడిన సెల్‌ఫోన్ నంబర్, పంట వివరాలను అందజేయాలని కోరారు.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లలిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 13, వంకాయలు, (తెలుపు) 24, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 22, పచ్చిమిర్చి 20, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 28, క్యాబేజీ 14, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళదుంపలు 20, అరటికాయ (పె)9, మునక్కాడలు (కిలో) 48, అల్లం (పాతది) 46, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 100, బద్దచిక్కుడు 42, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 74, కీరదోస 34, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28, చిలగడదుంపలు 34, కంద 80, గోరుచిక్కుడు 30, దేముడుచిక్కుడు 44, కూరపెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, కర్రపెండలం 18, బూడిద గుమ్మడికాయ 30, బొప్పాయి 42, మామిడి అల్లం 56, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	130
లైవ్ ధర	150
విత్ స్కిన్	270
స్కిన్‌లెస్	280

బస్ షెల్టర్లు లేక బాధలు

- మండుటెండలో నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- తాత్కాలికంగా నీడనిచ్చే షెల్టర్లనైనా ఏర్పాటు చేయాలని ప్రజల వేడుకోలు



సింహాచలం రైల్వే స్టేషన్ కూడలిలో షెల్టర్ లేకపోవడంతో మండుటెండలో బస్సుల కోసం వేచివున్న ప్రయాణికులు

గోపాలపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే పలు కూడళ్లలో బస్టాపులు లేకపోవడంతో వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండుతున్న ఎండలో బస్సులు వచ్చేంతవరకు వేచివుండేందుకు షెల్టర్లు లేకపోవడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారింది. బస్ షెల్టర్లు లేకపోవడంతో ఎండొచ్చినా.. వానొచ్చినా తమకు ఇబ్బందులు



వుడా నగర్‌లో మండుటెండలో బస్సుల కోసం విద్యార్థుల పడిగాపులు

తప్పడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సింహాచలం రైల్వే స్టేషన్ కూడలిలో బస్ షెల్టర్ లేకపోవడంతో ఏళ్లతరబడి ప్రజలు ఇబ్బందులు పడుతునే ఉన్నారు. గోపాలపట్నం బంక్ కూడలిలోని బస్టాప్‌తో పాటు సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద గల బస్టాప్ ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. రైల్వే స్టేషన్ నుంచి వచ్చే ప్రయాణికులు, సింహాద్రి అప్పన్న స్వామి దర్శనం కోసం వచ్చే ప్రయాణికులతో స్టేషన్ కూడలి బస్టాప్ చాలా రద్దీగా ఉంటుంది. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో ఎండ తీవ్రత నడుమ రోడ్డుపై బస్సుల కోసం వేచివుండేందుకు ప్రయాణికులు నానాపాట్లు పడుతున్నారు. నిలువ నీడలేని బస్టాపుల వద్ద మండుటెండలో ప్రజలు విలవిల్లాడుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏటా వేసవిలో ఆయా బస్టాపుల వద్ద తాత్కాలిక షెల్టర్లను ఏర్పాటు చేసేవారు. కానీ ఈసారి వాటి ఊసే లేకపోవడంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలికంగా నీడనిచ్చేలా షెల్టర్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వుడా నగర్‌లో..

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డు పరిధి వుడా ఫేజ్-1 జంక్షన్‌తో పాటు పలు కూడళ్లలో బస్ షెల్టర్లు లేక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. నిత్యం వేలాది మంది ఉక్కు ఉద్యోగులు, రైల్వే ప్రయాణికులతో పాటు పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వ్యాపారులతో కళకళలాడే వుడా ఫేజ్-1, వడ్లపూడి, ముస్తఫా జంక్షన్‌లలో బస్ షెల్టర్లను ఏర్పాటు చేయకపోవడంతో మండు వేసవిలో వారు నానాపాట్లు పడుతున్నారు. గత రెండు శతాబ్దాల్లో పలు విద్యా సంస్థలు, వ్యాపార, భారీ పరిశ్రమలకు కేంద్ర స్థానమైన కూర్మన్నపాలెం శరవేగంగా అభివృద్ధి చెం దింది. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. నిత్యం వందలాది మందితో కిటకిటలాడ ఆయా జంక్షన్లలో బస్ షెల్టర్లు లేకపోవడంతో మండుటెండలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి రద్దీగా వుండే ఈ జంక్షన్లో బస్ షెల్టర్‌ను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

పెందుర్తి-విశాఖ బీఆర్టీఎస్ మార్గంలో..



పెందుర్తిలో బస్టాప్ లేక ఎండలో విద్యార్థులు, ప్రయాణికులు

పెందుర్తి: పెందుర్తి-విశాఖ బీఆర్టీఎస్ మార్గం ప్రధాన కూడలి వద్ద బస్ షెల్టర్ లేకపోవడంతో మండుటెండలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ షెల్టర్ లేకపోవడంతో ఎండలో బస్సుల కోసం వేచివుండేందుకు నానాపాట్లు పడుతున్నామని పలువురు ప్రయాణికులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కోర్టు వివాదం కారణంగా బీఆర్టీఎస్ రహదారి విస్తరణ జరగకపోవడంతో బస్టాప్ ఏర్పాటు కాకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. దశాబ్దంన్నరగా ఇదే పరిస్థితి నెలకొన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని వాపోతున్నారు. దీనికితోడు ఇక్కడ బస్టాప్ లేకపోవడంతో బస్సులు ఎక్కడ ఆగుతాయో కూడా తెలియని దుస్థితి నెలకొందని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

చమురు తరలింపు టెండర్లలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం

- హెచ్‌పీసీఎల్‌లో మాయమాటలతో ఎస్సీ, ఎస్టీలను మోసం చేస్తున్న ఇద్దరు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు?
- అధికారులు విచారణ జరపాలని పలువురు వేడుకోలు

మల్కాపురం, మే 6 (ఆంధ్రజ్యోతి): హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మార్కెటింగ్ విభాగంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల చమురు రవాణకు సంబంధించిన టెండర్లల్లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని పలువురు గగ్గోలు పెడుతున్నారు. ఐదేళ్లకొకసారి చమురు తరలింపు టెండర్లను హెచ్‌పీసీఎల్ మార్కెటింగ్ విభాగం ఆహ్వానిస్తుంది. వీటిలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ ఉంటుంది. అయితే ఈ విధానం గురించి తెలిసిన ఇద్దరు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు టెండర్ల ప్రకటన వెలువడిన వెంటనే రంగంలోకి దిగి మాయమాటలతో ఎస్సీ, ఎస్టీలకు మీ సర్టిఫికేట్లు మాకిస్తే చాలు... అన్నీ మేమే చూసుకుంటామని, మీ డబ్బులు మీకు వస్తాయని ఆశచూపి టెండర్ల పత్రాలపై సంతకాలు పెట్టించుకుని వాటిని సొంతం చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. సదరు ఎస్సీ, ఎస్టీలకు ఆ ఇద్దరు కాంట్రాక్టర్లు నెలకు రూ.వేలల్లో ఇస్తూ వారు రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

కాగా ఆ ఇద్దరు కాంట్రాక్టర్లు ఎస్సీ, ఎస్టీల సర్టిఫికెట్లను తీసుకోవడమే కాకుండా వారితో బాండ్ పేపరుపై సంతకాలు చేయించుకుంటున్నట్టు తెలిసింది. ఎస్సీ, ఎస్టీల పేరిట టెండర్లను దక్కించుకున్నాక చమురు తరలింపు చేపడతారు. ఇందుకు సంబంధించి కంపెనీ ద్వారా వచ్చే సొమ్ము నేరుగా ఆ ఎస్సీ, ఎస్టీల బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. వారితో ఆ నగదును కాంట్రాక్టరు డ్రా చేయించి ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం కొంత మొత్తాన్ని మాత్రమే ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీల పేరిట ఆ ఇద్దరు కాంట్రాక్టర్లు రూ.లక్షల్లో లాభలు ఆర్జిస్తూ.. వారికి మాత్రం రూ.వేలల్లో చెల్లిస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విధమైన మోసం గత కొన్నేళ్లగా సాగుతోందని, సదరు కాంట్రాక్టర్లు ఉమ్మడి విశాఖ జిల్లాలోని పాడేరుతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీల పేరిటే టెండర్లు వేస్తుంటారని సమాచారం. ఆ ఇద్దరు కాంట్రాక్టర్లకు సంబంధిత అధికారులు కూడా సహకరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్‌తో పాటు హెచ్‌పీసీఎల్ విజిలెన్స్ అధికారులు కూడా విచారణ జరపాలని పలువురు దళితులు కోరుతున్నారు.



నల్లూరు సూర్యనారాయణ, ఇతర కార్యవర్గ సభ్యులతో పల్లా శ్రీనివాసరావు

టీడీపీ 86వ వార్డు అధ్యక్షుడిగా 'నల్లూరు'

గాజువాక, మే 6 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ 86వ వార్డు అధ్యక్షుడిగా నల్లూరు సూర్యనారాయణ నియమితులయ్యారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ వార్డు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రగతిని ఓర్వలేని వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనిని నాయకులంతా తిప్పికొట్టాలన్నారు.

గత ఎన్నికల్లో 86వ వార్డులో టీడీపీ అత్యధిక మెజారిటీని సాధించిందని, ఇందుకు వార్డు ఇన్‌చార్జిగా నల్లూరు సూర్యనారాయణ చేసిన కృషి విశేషమైందనదని కొనియాడారు. అనంతరం రాష్ట్ర పార్టీ పరిశీలకుడు ఎంవీఆర్ చౌదరి 86వ వార్డుకు సంబంధించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. టీడీపీ వార్డు అధ్యక్షుడిగా నల్లూరు సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జిగా వేగుంట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డేటి నాగజగదీశ్ అప్పారావు, ఉపాధ్యక్షుడిగా కొర్లాన రమేశ్, కోశాధికారిగా బొడ్డేపల్లి అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాయుడు నాగేశ్వరరావు, కె.వెంకటేశ్, కార్యదర్శులుగా కొరుబిల్లి బాలకృష్ణ, వై.శ్రీనివాసరావు, రాధ నియమితులయ్యారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన కోన తాతారావు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న 'కోన'

గాజువాక, మే 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన కోన తాతారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళంలో క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తాతారావు పుష్పగుచ్ఛం అందజేశారు. సహకార శాఖకు మంచిపేరు తెచ్చేందుకు కృషి చేయాలని ఆయనకు మంత్రి సూచించారు. ఈ నెల 9న నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో తాను బాధ్యతలు స్వీకరించనున్నట్టు ఈ సందర్భంగా కోన తాతారావు తెలిపారు.

కార్మిక సమ్మె ఆవశ్యకతపై నేడు సదస్సు

ఉక్కుటౌన్‌షిప్, మే 6 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటులో ఈ నెల 20న తలపెట్టనున్న కార్మిక సమ్మె ఆవశ్యకతపై బుధవారం ఉక్కు టౌన్‌షిప్‌లో సదస్సు నిర్వహించనున్నట్టు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు తెలిపారు. సీడబ్ల్యూసీ-2లో సాయంత్రం ఆరు గంటలకు 'లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరితాళ్లు' అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనవలసిందిగా నాయకులు కోరారు.

20న సమ్మె చేస్తామంటూ ఏఎంహెచ్‌వోకు నోటీసు

గాజువాక, మే 6 (ఆంధ్రజ్యోతి): కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న సమ్మె చేస్తామని పేర్కొంటూ జీవీఎంసీ ఏఎంహెచ్‌వో కిరణ్‌కుమార్‌కు కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు మంగళవారం సమ్మె నోటీసు ఇచ్చారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జీవీఎంసీలో కూడా సమ్మె చేస్తామన్నారు. పారిశుధ్య కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, మృతి చెందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఏఎంహెచ్‌వోను కలిసిన వారిలో నాయకులు గొలగాని అప్పారావు, నాగరాజు, గణేశ్, పద్మ, లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

9న గరుడాద్రిపై అన్నమయ్య జయంత్యుత్సవాలు

పెదగంట్యాడ, మే 6 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 65వ వార్డు పరిధిలోని గరుడాద్రిపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరాలయంలో ఈ నెల 9న అన్నమయ్య జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శ్రీఅన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ ఏర్పాట్లు చేస్తుంది. ఆ రోజు ఉదయం ఆరున్నర నుంచి శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశాక అన్నమయ్య సంకీర్తనలను ఆలపించడం, ప్రసాద వితరణ జరుపుతామని పొన్నాడ వెంకట కామేశ్వరమ్మ శ్రీఅన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, సీఐ పార్థసారథి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ సుహాసినీ ఆనంద్, సుప్రీంకోర్టు న్యాయవాది పెంటకోట నాగేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

'సీపీఐ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

పెందుర్తి, మే 6 (ఆంధ్రజ్యోతి): సీపీఐ పెందుర్తి మండల శాఖ రెండో మహా సభలు సుజాతనగర్‌లోని బర్డన్ నగర్‌లో మంగళవారం జరిగాయి. పార్టీ సీనియర్ నాయకుడు వై.త్రినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ సీపీఐ సిద్ధాంతాలను ప్రజల్లోకి నాయకులు, కార్యకర్తలు తీసుకువెళ్లాలన్నారు. అనంతరం పెందుర్తి మండల ఏరియా సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, ఎర్రిపల్లి రాంబాబు, రెంటికోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

వైభవంగా వెంకటాద్రి వెంకన్న బ్రహ్మోత్సవాలు



లక్ష తులసీపూజ చేస్తున్న అర్చకులు

పెందుర్తి, మే 6 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి వెంకటాద్రి శిఖరంపై కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను అర్చకులు మహర్షి శ్రీనివాసచార్యులు పర్యవేక్షణలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం శ్రీవారికి లక్ష తులసీ, మల్లెల పుష్పార్చనను నేత్రపర్వంగా నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శ్రీవారి మూలవిరాట్‌ను తులసిమాలలతో అలంకరించగా పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

నేటి నుంచి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

పెందుర్తి రూరల్: జీవీఎంసీ 95వ వార్డు పరిధి లక్ష్మీపురం పోర్టు కాలనీలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ 16వ వార్షికోత్సవాలను బుధవారం నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. నాలుగు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఘనంగా పైడితల్లమ్మ పండగ



పూజలందుకున్న పైడితల్లమ్మ

గోపాలపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రశాంతినగర్‌లో కొలువుదీరిన శ్రీపైడితల్లమ్మ పండగను మంగళవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు ఉదయం నుంచే అమ్మవారిని దర్శించేందుకు ఆలయం వద్ద బారులు తీరారు. ఆలయ ధర్మకర్త పెతకంశెట్టి గణబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఎంత తీవ్రతకు భక్తులకు ఇబ్బందులు పడకుండా ఆలయ ప్రాంగణంలో చలువపందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు పలువురు స్వచ్ఛందంగా ప్రసాదం, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరికీ ఆకట్టుకున్నాయి.

రోళ్ల పైడిమాంబ ఉత్సవాలు ప్రారంభం

పెందుర్తి రూరల్: గ్రేటర్ 95వ వార్డు పరిధి చీమలాపలి పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత రోళ్ల పైడిమాంబ ఉత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాది కార్యక్రమాలను చేపట్టారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులె పెద్దసంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నెల 13 వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త అయిత ఎర్నిబాబు తెలిపారు.

నేడు బ్రహ్మంగారి 332 జీవ సమాధి ఆరాధనోత్సవం

వేపగుంట, మే 6(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 94వ వార్డు పరిధి నాయుడుతోట బంటా కాలనీలో గల బ్రహ్మంగారి మందిరంలో కాలబ్రహ్మ శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి 332వ జీవ సమాధి ఆరాధానోత్సవాలను బుధవారం నిర్వహించనున్నట్టు విశ్వకర్మ సేవా సమితి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక పూజలు, హోమం జరుపుతామని పేర్కొన్నారు.

అమ్మాజమ్మ పీఠాన్ని సందర్శించిన దుర్గా గుడి అర్చకులు

వేపగుంట, మే 6 (ఆంధ్రజ్యోతి): వేపగుంట కూడలిలో గల అమ్మాజమ్మ పీఠాన్ని మంగళవారం విజయవాడ దుర్గాగుడి ఉపప్రధాన అర్చకులు రాజాజీ గురూజీ సందర్శించారు. ఈ సందర్భంగా రాజాజీ గురూజీ దంపతులకు పీఠం గురుమాత మద్దాల అమ్మాజీ భవానీ పాదపూజ చేసి వెండి గండపెండారాన్ని కాలుకు తొడిగి ఘనంగా సత్కరించారు. రాజాజీ గురూజీ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అర్చకులు మాధవాచార్యులు, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై మహిళలకు అవగాహన

ఎన్.ఎ.డి.జంక్షన్, మే 6 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 90వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం రుతుస్రావం, పరిశుభ్రతపై స్థానిక మహిళలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిశోర వికాసం పథకం బాలికల ఆరోగ్యంతో పాటు వారి వికాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. 11 నుంచి 19 ఏళ్లలోపు బాలికలకు రుతుస్రావ సమయంలో తలెత్తే ఇబ్బందులును ముందుగా తెలియజేస్తే వారి ఆరోగ్యం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, కె.ఈశ్వరమ్మ, స్నేహప్రియ, కనకదుర్గ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న కాటాలతో తూనికలు, కొలతలశాఖ అధికారులు

చేపల బజారులో తనిఖీలు

20 మందిపై కేసులు నమోదు చేసిన తూనికలు, కొలతల శాఖ అధికారులు

గోపాలపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి బంక్ కూడలిలోని చేపల బజారులో తూనికలు, కొలతల శాఖ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. బజారులో చేపలు విక్రయించే వర్తకులు వినియోగిస్తున్న కాటాలను పరిశీలించారు. వీరిలో 20 మంది వర్తకులు ఎలక్ట్రానిక్ కాటాలకు సవరణలు చేసి తూనికల్లో మోసాలకు పాల్పడుతున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ మేరకు 20 మందిపై కేసులు నమోదు చేసి కాటాలను స్వాధీనం చేసుకున్నారు. తూనికల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్స్ ఎస్.ఎం.రాధాకృష్ణ, పీడీవీ అప్పలరాజు, బి.రామచంద్రయ్య, పి.చిన్నమ్మ, ఇన్‌స్పెక్టర్లు ఎస్.ఉమాసుందరి, వి.రామారావు, డి.అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి 3 రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గాజువాక, మే 6 (ఆంధ్రజ్యోతి): గాజువాకలో నిర్వహణ పనులు చేపడుతున్నందున బుధవారం నుంచి మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని ఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పెదగంట్యాడ, చినగంట్యాడ, గంగవరం, కూర్మన్నపాలెం, కర్ణవానిపాలెం, శ్రీనగర్ ప్రాంతాలకు 7, 8, 9 తేదీల్లో విద్యుత్ సరఫరాకు కొద్దిపాటి అంతరాయం వాటిల్లుతుందని, ఈ విషయాన్ని ప్రజలందరూ గ్రహించి తమకు సహకరించవలసిందిగా కోరారు.

వేసవి సెలవుల్లో ఊరెళితే ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వాడాలి

క్రైమ్ ఎస్ఐ డి.సూరిబాబు




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సూరిబాబు

పెందుర్తి, మే 6 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల్లో ఇళ్లకు తాళం వేసి ప్రజలు ఊరెళ్లినట్టయితే తప్పనిసరిగా లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్‌ను వినియోగించవలసిందిగా క్రైమ్ ఎస్ఐ డి.సూరిబాబు సూచించారు. వేసవిలో నేరాలు, చోరీల నివారణపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సుజాత నగర్ కాలనీవాసులతో ఏ-జోన్ పార్కులో మంగళవారం క్రైమ్ పోలీసులు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఊరెళుతున్నవారు పోలీసులకు సమాచారం అందిస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా ఇంటిలో నిఘా కెమేరాలు అమర్చుతామన్నారు. ఊరెళ్లినవారు విలువైన బంగారు అభరణాలు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. నగలు ధరించే మహిళలు చైన్ స్నాచింగ్ జరగకుండా చీర కొంగు కప్పుకొని స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలకు వీల్‌లాక్ అమర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కమల్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీపై అంధకారం: ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పెందుర్తి రూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): వేపగుంట నుంచి పినగాడి మీదుగా సబ్బవరం వెళ్లే ప్రధాన మార్గమధ్యంలో మేహాద్రి గెడ్డ సమీపంలో గల రోడ్డు ఓవర్ బ్రిడ్జిపై దీపాలు వెలగడం లేదు. ఈ మార్గంలో రాత్రిపూట కూడా ద్విచక్ర వాహనాలు, కార్లు, వ్యాన్లు రాకపోకలు సాగిస్తాయి. వీధి దీపాలు వెలగకపోవడంతో వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్రిడ్జిపై ఇటీవల ఆకతాయిలు, మందుబాబుల బెడద ఎక్కువైంది. చీకటి పడితే చాలు.. ఆర్వోబీపై ప్రయాణించడానికి ప్రజలు భయపడుతున్నారు. దీంతో ప్రత్యామ్నాయంగా పెందుర్తి కూడలి మీదుగా చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆర్అండ్‌బీ సిబ్బంది నిత్యం ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తున్నా దీపాలు వెలిగించే చర్యలు చేపట్టడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి దీపాలు వెలిగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



బ్రిటిష్ పాలనపై విప్లవాగ్ని

సాయుధ పోరాటంతో గడగడలాడించిన విప్లవ వీరుడు

- ఆదివాసీలపై అకృత్యాలను అడ్డుకున్న మన్యం ధీరుడు
- గిరిజనులతో కలిసి తిరుగుబాటుకు శ్రీకారం
- నేడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి

చింతపల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి):

బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటంతో స్వాతంత్ర్య ఉద్యమంలో ఓ చరిత్ర సృష్టించారు. పిన్నవయసులోనే బ్రిటిష్ పాలకుల అకృత్యాలు, దురాగతాలను ఎదిరించిన ధీరోధాత్తుడు. గిరిజనాన్ని ఏకం చేసి రంప తిరుగుబాటుకు శ్రీకారం చుట్టిన సీతారామరాజు రెండేళ్ల పోరాటంలో నాటి పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేశాడు. సీతామరాజు పోరాటం లండన్‌లోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని సైతం కదిలించింది. అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి' కథనం.

అల్లూరి సీతారామరాజు అసలు పేరు శ్రీరామరాజు. ఉమ్మడి విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలోని అమ్మమ్మ ఇంట జన్మించాడు. శ్రీరామరాజు తండ్రి అల్లూరి వెంకటరామరాజుది పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లు. ఆయన గ్రామంలో ఫొటో స్టూడియో నడిపేవారు. 1890లో అనకాపల్లి వచ్చి కొంతకాలం ఉన్నారు. అదే సమయంలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ నుంచి బతుకుతెరువు కోసం పద్మనాభం మండలం పాండ్రంగికి వలస వచ్చిన వెంకటరామరాజు (శ్రీరామరాజు తాత) కుమార్తె సూర్యనారాయణమ్మతో వివాహం కుదిరింది. అల్లూరి వెంకటరామరాజు, సూర్యనారాయణమ్మల వివాహం 1895లో జరిగింది. మొదటి కాన్పు కోసం సూర్యనారాయణమ్మ 1896 చివరిలో పుట్టింటికి రాగా, 1897 జూలై 4న సాయంత్రం 4:10 గంటలకు శ్రీరామరాజు (సీతారామరాజు) జన్మించాడు. అతడికి ఏడాది వయసు వచ్చాక వెంకటరామరాజు, సూర్యనారాయణమ్మ దంపతులు స్వగ్రామం మోగల్లు వెళ్లిపోయారు. వీరికి 1901లో కూమార్తె సీతమ్మ, 1906లో రెండో కుమారుడు సూర్యనారాయణరాజు జన్మించారు.



కృష్ణాదేవిపేటలో అల్లూరి, గంటందొర సమాధులు

పిన్నవయసులో తండ్రిని కోల్పోయి

సీతారామరాజు తండ్రి రామరాజు రాజమండ్రిలో ఫొటో గ్రాఫర్‌గా పేరు తెచ్చుకున్నారు. అయితే 1908లో గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రబలిన కలరా వ్యాధి కి గురై మరణించారు. శ్రీరామరాజు ఆరో తరగతిలో ఉండగానే తండ్రిని కోల్పోవడంతో స్థిరాదాయంలేక, వివిధ ప్రదేశాలకు వెళ్లి నివసించాల్సి వచ్చింది. తండ్రి మరణం అతడి విద్యాభ్యాసంపై తీవ్ర ప్రభావం చూపింది.



అల్లూరి సీతారామరాజు దాడిచేసిన చింతపల్లి పోలీసు స్టేషన్

తొలి స్థావరం కృష్ణాదేవిపేట..

సీతారామరాజుకు కృష్ణాదేవిపేటలోని చిటికెల భాస్కరనాయుడు ఆశ్రయం కల్పించారు. 1917లో స్నేహితుడు పేరిచర్ల సూర్యనారాయణతో కలిసి కాషాయ వస్త్రాలు ధరించి కృష్ణాదేవిపేట నీలకంఠేశ్వరుని ఆలయంలో మకాం పెట్టారు. ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల దురాగతాలు, అకృత్యాలను సహించలేక వారిపై పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు.

కూలి చెల్లింపుల్లో అన్యాయంపై లేఖ

లంబసింగి ఘాట్ రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న గిరిజనులకు చింతపల్లి తహసీల్దార్ బాస్టియన్ తక్కువ కూలి చెల్లించడంపై బ్రిటిష్ పాలకులకు సీతారామరాజు లేఖరాశాడు. చింతపల్లి తహసీల్దార్ బాస్టియన్ అత్యంత క్రూరుడు. నర్సీపట్నం నుంచి లంబసింగి వరకు రోడ్డు నిర్మించే కాంట్రాక్టరుతో కుమ్మక్కై గిరిజనులకు ఆరు అణాలకు బదులుగా రెండు అణాలు మాత్రమే చెల్లించేవాడు. ప్రశ్నించిన వారిని కొరడాలతో కొట్టించేవాడు. ఫిర్యాదు చేసినా బ్రిటిష్ పాలకులు పట్టించుకోలేదు. సీతారామరాజు గిరిజనులను కూడగట్టి విప్లవం రగిలిస్తున్నాడని బాస్టియర్ ప్రభుత్వానికి లేఖరాశాడు. దీంతో సీతారామరాజు కదలికలపై అడ్డతీగల సమీప పైడిపుట్టి, నర్సీపట్నం అధికారులు ఆరా తీసేవారు. ఆ సమయంలో ప్రభుత్వ ఉద్యోగి ఫజలుల్లా ఖాన్ సీతారామరాజుకు సహాయం చేసేవాడు. దీంతో తిరుగుబాటు చేయనని అతనికి అల్లూరి మాట ఇచ్చాడు. 1922 జూలై 27న ఫజులుల్లాఖాన్ ఆకస్మికంగా మరణించాడు. దీంతో సీతారామరాజు ఉద్యమానికి శ్రీకారంచుట్టాడు. గిరిజన ప్రాంతంలో అడుగుపెట్టి గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాల్, సత్యనారాయణ రాజు, అగ్గిరాజు, గోకిరి ఎర్రేసుతో సహా 150మంది గిరిజనులను బ్రిటిష్ పాలకులపై పోరాటానికి సిద్ధం చేశాడు. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు స్టేషన్‌పై దాడికి నిర్ణయించాడు.

ప్రారంభమైన సాయుధ పోరాటం

అల్లూరి అనుచరులతో తొలిసారిగా 1922 ఆగస్టు 22న చింతపల్లిపై దాడి చేసి సాయుధ పోరాటానికి నాంది పలికాడు. స్టేషన్‌లో 11 తుపాకులు, ఐదు కత్తులు, 1,390 తుపాకీ గుళ్లు, 11 బాయనెట్లు స్వాధీనం చేసుకున్నారు. వాటి వివరాలను రికార్డులో నమోదు చేశాడు. అదే క్రమంలో 23న కృష్ణాదేవిపేట, 24న రాజవొమ్మంగి పోలీసు స్టేషన్లపై దాడిచేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాడు. రాజవొమ్మంగి స్టేషన్‌లో బందీగా ఉన్న వీరయ్యదొరను విడిపించాడు. బ్రిటిష్ పాలకులకు ముందస్తు సమాచారం ఇచ్చి మరీ సీతారామరాజు సాహసోపేతంగా అక్టోబరు 15న అడ్డతీగల పోలీసు స్టేషన్‌పై దాడిచేశాడు. అదేనెల 19న రంపచోడవరం పోలీసు స్టేషన్‌ని పట్టపగలే ముట్టడించి, మొదటి దశ విప్లవానికి శ్రీకారం చుట్టారు. అదే ఏడాది డిసెంబరు 6నుంచి రెండో దశ ఉద్యమాన్ని ప్రారంభించిన సీతారామరాజు బ్రిటిష్ పాలకులను ముప్పుతిప్పలు పెట్టాడు.



లంబసింగి ఘాట్ నిర్మాణంలో బ్రిటిష్ పాలకుల శిలాఫలకం

రూథర్‌ఫర్డ్ రాకతో...

ఉద్యమాన్ని అణచివేసేందుకు 1924 ఏప్రిల్ 17 మన్యానికి రూథర్‌ఫర్డ్ కలెక్టర్‌గా వచ్చాడు. కృష్ణాదేవిపేటలో సభను ఏర్పాటుచేసి వారం రోజుల్లో విప్లవకారుల ఆచూకీ తెలియకపోతే ప్రజలను కాల్చివేస్తామని హెచ్చరించాడు. విషయం తెలుసుకున్న సీతారామరాజు మే 7న పశువుల కాపరి ద్వారా తానున్న ప్రాంతాన్ని పోలీసులకు చేరవేసి మంప చెరువులో స్నానంచేస్తూ పట్టుబడ్డాడు. ఎటువంటి విచారణ లేకుండా అల్లూరి సీతారామరాజును కొయ్యూరులోని చింత చెట్టుకు కట్టి గుడాల్ కాల్చిచంపాడు. ఆ మరుసటి రోజున రాజు మృతదేహాన్ని ఫొటో తీయించి, కృష్ణాదేవిపేటలో దహనం చేశాడు.



అల్లూరి దాడి చేసిన పోలీసు స్టేషన్ వద్ద సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి (ఫైల్)



పాండ్రంగిలో అల్లూరి జన్మించిన గృహం (ఫైల్). (ఇన్‌సెట్‌లో) చిన్న వయసులో సీతారామరాజు(ఫైల్)

వేవ్స్ సమ్మిట్‌లో నగర యువకుడి ప్రతిభ

- ట్రైలర్ మేకింగ్‌లో టాప్-5గా నిలిచిన అన్వేష్ నిష్టల



అన్వేష్ నిష్టల

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): ఎంటర్‌టైన్‌మెంట్, డిజిటల్ ఇన్నోవేషన్, మీడియా వంటి రంగాల్లో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే ఉద్దేశంతో తొలిసారిగా ముంబై వేదికగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్ సమ్మిట్ (వేవ్స్)- 2025ను కేంద్రం నిర్వహించింది. మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ ఆధ్వర్యంలో కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్ ట్యాగ్‌లైన్‌తో 32 కేటగిరీల్లో ఎంట్రీ లను ఆహ్వానించగా, విశాఖకు చెందిన అన్వేష్ నిష్టల ట్రైలర్ మేకింగ్ కాంటెస్ట్‌లో నిర్వహించిన పోటీలో టాప్-5లో నిలిచాడు. నగరానికి తిరిగివచ్చిన ఆయన 'ఆంధ్రజ్యోతి'తో వేవ్స్ పోటీల నిర్వహణ, ఉపయోగాలను వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

సినిమా రంగం పట్ల ఆసక్తితో మల్టీ మీడియాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. 2012లో ప్రొడక్షన్ హౌస్ పెట్టుకున్నా. అనేక సంస్థ లకు యాడ్స్ చేశాను. ఢమరుకం, ఊసరవెల్లి, బాడీగార్డ్ వంటి సినిమాలకు వీఎఫ్ఎక్స్ ఆర్టిస్ట్‌గా పనిచేశాను. గాల్లో తేలినట్టుంది మూవీకి వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్‌గా పనిచేశాను. 2018లో పల్లె కన్నీరు పెడుతోంది అనే షార్ట్‌ఫిల్మ్‌కు స్టేట్ లెవెల్‌లో బెస్ట్ సినిమాటోగ్రాఫర్ అవార్డు అందుకున్నాను. ప్రస్తుతం రవం అనే హారర్ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా చేస్తున్నా. కంటెంట్ క్రియేటర్స్, యూట్యూబర్స్, డైరెక్షన్, ఇతర విభాగాల్లో ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం వేవ్స్ పోటీలను నిర్వహిస్తోంది. మేకింగ్ కాంటెస్ట్‌కు నాలుగు వేల దరఖాస్తులు వచ్చాయి. టాప్‌లో నిలిచిన 20 మందిని తుది పోటీలకు ఎంపికచేశారు. ముంబైలోని జియోవరల్డ్‌లో ఫైనల్స్ నిర్వహించారు. డైరెక్షన్, గేమింగ్, కామిక్స్, డిజిటల్ మీడియా, ఏఐ, ట్రైలర్‌మేకింగ్, షార్ట్‌ఫిల్మ్ కాంటెస్ట్, గేమింగ్ కేటగిరీలకు సుమారు లక్ష దరఖాస్తులు వచ్చాయి.

రెండు నిమిషాలు ట్రైలర్..

పోటీల్లో భాగంగా పది సినిమాల్లో ఒక దానిని ఎంపిక చేసుకోమన్నారు. నేను గన్స్ అండ్ గులాబ్స్ ఎంచుకున్నా. ఇందులో మూడు నిమిషాల వీడియోను ఇచ్చారు. దీనికి ఆడియోతో కూడిన ట్రైలర్‌ను రూపొందించాలి. రెండు నిమిషాలతో తయారుచేసిన వీడియోకు మా నాన్న మణిశర్మ వాయిస్ ఇచ్చారు. ఇది టాప్-5లో చోటు దక్కించుకుంది.

వేవ్స్ అవకాశాల గని

వేవ్స్ వేదిక సినిమా రంగంలోకి వెళ్లాలనుకునే వారికి గొప్ప అవకాశాలను కల్పిస్తుంది. సోషల్ మీడియాలో షార్ట్ ఫిల్మ్ చేస్తూ కంటెంట్ క్రియేటర్స్ దర్శకులుగా, రైటర్స్‌గా ఎంతోమంది రాణిస్తుంటారు. పోటీలకు దేశ, విదేశాల నుంచి వచ్చే వారితో ఏర్పడే పరిచయాలు నెట్‌వర్క్‌ను పెంచుతాయి. సినీ రంగానికి చెందిన ప్రముఖుల చేతుల మీదుగా విజేతలు అవార్డులు అందుకుంటారు. ఇది కొత్త అవకాశాలను కల్పిస్తుంది. వేవ్స్ బజార్, వేవ్స్ ఎక్స్‌లో దర్శకులు, నిర్మాతలకు కథలు వినిపించవచ్చు. సినిమాను అమ్ముకోవచ్చు. అమీర్ ఖాన్, హాలీవుడ్ డైరెక్టర్ మైకెల్ లెమన్ వంటి ఎంతో మంది ప్రముఖులు చెప్పిన ప్రత్యేక తరగతులు దిశా నిర్దేశం చేస్తాయి. వేవ్స్ కాంటెస్ట్‌లో పాల్గొనేందుకు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ నవంబరులో నోటిఫికేషన్ విడుదల చేసింది. రూ.3 వేలు చెల్లించి పోటీలు జరిగే ప్రాంగణంలోకి ఎవరైనా ప్రవేశించవచ్చు.

పోలమాంబకు పసుపుకొమ్ముల అలంకరణ



మద్దిలపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి) : శివాజీపాలెంలో జరుగుతున్న పోలమాంబ వార్షిక మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు పసుపు కొమ్మల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పసుపు కుంకుమలతో అర్చనలు చేసిన భక్తులు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకృష్ణ సేవా సంఘం అధ్యక్షుడు దువ్వి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బుద్ధల కృష్ణ, కోశాధికారి దువ్వి వెంకటస్వామి, కార్యనిర్వహక కార్యదర్శిచెల్లి బోయిన సునీల్‌కుమార్, కార్యదర్శులు ముప్వల మౌళి, ఎం.హరిప్రసాద్, సాంబశివరావు, ఒమ్మి అప్పారావు ఉత్సవాలను పర్యవేక్షించారు.

కరాచీవాలా పేరు తొలగింపు



గ్లో సైన్ బోర్డుపై కరాచీవాలా అక్షరాలు కనిపించకుండా కాగితాలు అంటించిన దృశ్యం

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): జనజాగరణ సమితి ఆందోళన నేపథ్యంలో నగరంలోని సిరిపురం జంక్షన్‌లో గల ఓ డిపార్టుమెంటల్ స్టోర్స్ యాజమాన్యం గ్లో సైన్ బోర్డులో మంగళవారం 'కరాచీవాలా' అనే అక్షరాలు కనిపించకుండా తెల్ల కాగితాలు అంటించింది. పాకిస్తాన్‌కు చెందిన కరాచీ అనే పేరు తొలగించాలంటూ సోమవారం జన జాగరణ సమితి ఆందోళన చేపట్టింది.

ఎంఎస్ఎంఈ పార్కుతో వలసల నివారణ

- భూమి పూజ చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

పద్మనాభం, మే 6 (ఆంధ్రజ్యోతి): యువతకు ఉపాధి కల్పన కోసం ఇచ్చిన హామీ మేరకు ఉత్తరాంధ్రలోనే తొలి ఎంఎస్ఎంఈ పార్కును పద్మనాభం మండలంలోని కృష్ణాపురంలో నెలకొల్పుతున్నామని ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. మండలంలోని కృష్ణాపురంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 50 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పుతున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కుకు మంగళవారం అయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి అందరికీ ఉపాధి కల్పించేందుకు ఈ పార్కులు దోహదపడతాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్థలాలు అభివృద్ధి చేసి అందిస్తామన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తొలి ఎంఎస్ఎంఈ పార్కును నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. అధికారులు పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రైతులకు పరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని జేసీ మయూర్ అశోక్‌కు సూచించారు. నియోజకవర్గంలోని ఏడు ఇనాం గ్రామాల రైతులకు అన్నదాత సుఖీభవను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ రాష్ట్ర చైర్మన్ టి.శివశంకర్, ఏపీఐఐసీ ఎండీ అభిషేక్ కిశోర్, ఎంఎస్ఎంఈ చీఫ్ మేనేజరు విశ్వ, జోనల్ మేనేజరు సింహాచలం, గంటా రవితేజ, లీలావతి, సర్పంచ్ లక్ష్మీ భవాని, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, దామోదరరావు, రమణ, నగేష్‌కుమార్ పాల్గొన్నారు.



మీట నొక్కి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఈ చైర్మన్ శివశంకర్



పడిపోకుండా మంత్రి, ఎమ్మెల్యేలను పట్టుకున్న స్థానికులు

కూలిన వేదిక... తప్పిన ప్రమాదం

సభా వేదిక ఒక్కసారిగా నేలకొరగడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. మంత్రి, ఎమ్మెల్యేలను సెక్యూరిటీ సిబ్బంది, నేతలు పట్టుకున్నారు. మంత్రి, ఎమ్మెల్యేలను సత్కరించేందుకు ఉత్సాహంగా నాయకులందరూ ఒక్కసారిగా వేదికపైకి చేరిపోవడంతో నేలకొరిగింది. ఎత్తు తక్కువగా ఉండడంతో ప్రమాదం తప్పింది.

10 నుంచి బ్రహ్మపూర్ పాసింజర్ రైళ్లు రద్దు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు డివిజన్ పరిధిలోని దూసి, పొం దూరు సెక్షన్‌లో పవర్ బ్లాక్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో విశాఖ- బ్రహ్మపూర్ మధ్య నడిచే పాసింజర్ రైళ్ల సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 10 నుంచి జూన్ 14 వరకు విశాఖ- బ్రహ్మపూర్ పాసింజర్ (58532), ఈనెల 11 నుంచి జూన్ 15 వరకు బ్రహ్మపూర్-విశాఖ పాసింజర్ (58531) రైళ్ల సర్వీసులు రద్దు చేశామని పేర్కొన్నారు

కిరండోల్ రైలు దంతెవాడ వరకే..

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి) : జగదల్‌పూర్, కిరండోల్ మధ్య భద్రతా నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖ, కిరండోల్ మధ్య నడిచే రైళ్ల గమ్యాలను కుదించి విశాఖ- దంతెవాడ మధ్య రాకపోకలు సాగించేలా చర్యలు చేపడుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. దీంతో విశాఖ- కిరండోల్ పాసింజర్ (58501), విశాఖ- కిరండోల్ నైట్ ఎక్స్‌ప్రెస్ (18515) రైళ్లు ఈ నెల 8వ తేదీ నుంచి 15 వరకు, తిరుగు ప్రయాణంలోని కిరండోల్- విశాఖ పాసింజర్ (58502), కిరండోల్- విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్ (18516) రైళ్లు ఈనెల 9 నుంచి 16 వరకు విశాఖ-దంతెవాడ మధ్య నడుస్తాయని పేర్కొన్నారు. దంతెవాడ- కిరండోల్ మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశామని వివరించారు.

హోటళ్లలో పోలీసుల తనిఖీలు



హోటల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న పోలీసులు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలో సంఘ విద్రోహ చర్యలు, అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా హోటళ్ల, లాడ్జిల్లో పోలీసులు సోమవారం రాత్రి ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సీపీ శంఖబ్రతబాగ్చి ఆదేశాల మేరకు జోన్-1, జోన్-2 పరిధిలోని 74 హోటళ్లలో సోదాలు జరిగాయి. బసచేసిన వారిలో పరారీ నిందితులున్నారా? ఎన్‌బీడబ్ల్యూ పెండింగ్‌లో ఉన్న వారు, మిస్సింగ్ కేసులు, విదేశీ అతిథులున్నారా? వారి పాస్‌పోర్ట్, వీసా గడువు, మైనర్లు వ్యభిచారం వంటి అంశాలను పరిశీలించారు. 30 హోటళ్లు/లాడ్జిలకు ఎన్‌ఓసీ, 25 హోటళ్లు/లాడ్జిలకు ట్రేడ్ లైసెన్స్, 21 హోటళ్లు/లాడ్జిలకు జీఎస్‌టీ, 16 హోటళ్లు/లాడ్జిల్లో సీసీ కెమెరాలు లేకపోవడం, 32 హోటళ్లలో వీఎంఎస్‌లో సందర్శకుల వివరాలను అప్‌లోడ్ చేయలేదని గుర్తించారు. ఉల్లంఘనలపై చర్యల కోసం పోలీస్‌శాఖ పరిధిలో తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా నోటీసులు జారీచేశారు.

హరితాశ్రయాలపై జీవీఎంసీ నిర్లక్ష్యం

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): వేసవి నేపథ్యంలో వడదెబ్బ నుంచి వాహనచోదకులను రక్షించేందుకు వీలుగా జీవీఎంసీ గత ఏడాది మేలో ఏర్పాటుచేసిన హరితాశ్రయాలు నిరుపయోగంగా మారాయి. మిట్టమధ్యాహ్నం వాహనచోదకులు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగినపుడు ఎండతీవ్రత నుంచి రక్షణ లభించేలా ద్వారకానగర్, మద్దిలపాలెం కూడళ్ల వద్ద హరితాశ్రయాల పేరుతో గ్రీన్‌క్లాత్‌తో టెంట్లు, నీటితుంపర్లు వెదజల్లేలా స్ప్రింకర్లను ఏర్పాటుచేశారు. ఆ తరువాత నిర్వహణను పక్కనపెట్టేశారు. ప్రస్తుతం గ్రీన్‌టాప్‌క్లాత్ లేనప్పటికీ స్ప్రింకర్లు, ఇనుప స్తంభాలు ఉన్నాయి. వేసవి తీవ్రత పెరగడంతో వీటిని వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.



ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరుపయోగంగా మారిన హరితాశ్రయం

మేడ పైనుంచి గేటుపై పడి మహిళ మృతి



కమలకుమారి (ఫైల్)

కూర్మన్నపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మేడపై నుంచి పడి ఓ మహిళ చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అగనంపూడి గళ్లవానిపాలేనికి చెందిన గుడ్ల కమలకుమారి (57) మంగళవారం కళ్లు తిరిగి మేడ పైనుంచి కిందనున్న గేటుపై పడడంతో మృతి చెందింది. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై అప్పులపాలవడంతో ఈమె కుమారుడు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ బాధతో గతనెల 19న కమలకుమారి భర్త వెంకటమురళీకృష్ణ గుండెపోటుతో మృతిచెందారు. అప్పటినుంచి మనస్తాపంతో ఉన్న కమలకుమారి వద్ద కుమార్తె మానస ఉంటోంది. మంగళవారం ఉదయం మేడపైకి వెళ్లిన తల్లి కళ్లు తిరిగి కిందపడి మృతి చెందినట్టు మానస పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

- ఆరు తులాల బంగారం, నగదు స్వాధీనం

ఎంవీపీ కాలనీ, మే 6 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడిని ఎంవీపీ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ అప్పలరాజు తెలిపిన వివరాల మేరకు.. గత నెల 29న మద్దిలపాలెం సంపత్ స్టీల్స్ సమీపంలో నివాసం ఉంటున్న వి.లక్ష్మీదివ్య ఇంటికి తాళం వేసుకుని బయటకు వెళ్లారు. తిరిగి రాత్రి 8.03కు వచ్చి చూడగా బీరువా లాకర్‌లో రూ.50 వేల నగదు, ఆరు తులాల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో ఈ నెల 2న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా 5న ఎంవీపీ కాలనీ పదకొండో సెక్టార్‌లో అనుమానస్పద వ్యక్తులను, వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా, విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం, కొత్తపాలేనికి చెందిన గొల్లపూడి శ్రీను ను ఆపి ప్రశ్నించారు. అతడిని విచారించగా ఎల్.కోట, గాజువాక పోలీస్ స్టేషన్లలో మూడు చోరీ కేసులున్నట్టు తెలిసింది. మద్దిలపాలెంలో చోరీ చేసినట్టు అంగీకరించాడు. అతడి నుంచి రూ.30 వేల నగదు, ఆరు తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించిన ఏఎస్ఐ కిశోర్‌బాబు, కానిస్టేబుళ్లు హరిప్రసాద్, జగత్‌కిరణ్, సాయిలను ఉన్నతాధికారులు అభినందించారు.

ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ కార్పొరేషన్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (ఎన్ఏసీ) ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.సత్యపద్మ పేర్కొన్నారు. పీఎంఅజయ్ పథకం కింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతకు స్వల్ప కాలిక నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఇంటర్ పూర్తి చేసి 18 నుంచి 40 ఏళ్లలోపు వయసు కలిగిన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉచితంగా మధ్యాహ్న భోజనం, స్టేషనరీ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. వివరాలకు 7981022453, 9063269849 నంబర్లలో సంప్రతించాలన్నారు. నాక్ డైరెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి

అక్కయ్యపాలెం, మే 6 (ఆంధ్రజ్యోతి): టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఇంటర్ పాస్, డిగ్రీ ఉత్తీర్ణులైన 18 నుంచి 28 ఏళ్లలోపు వారికి ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తుందని సంస్థ డైరెక్టర్ మయూర్ పట్నాల తెలిపారు. టైపింగ్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్‌నెట్ కాన్సెప్ట్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, టెక్నికల్ స్కిల్స్, బేసిక్ అకౌంటింగ్ స్కిల్స్ కోర్సుల్లో మూడు నెలల ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అభ్యర్థులు ఎన్ఏడీలోని నిర్మాణ్ ఆర్గనైజేషన్‌లో గానీ 99081 04113, 6304159549 నంబర్లలో గానీ ఈ నెల 9లోగా సంప్రతించాలన్నారు.

నేటి నుంచి రెండో విడత చందనం అరగదీత

సింహాచలం, మే 6 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామికి ఈనెల 12న సమర్పించాల్సిన రెండో విడత శ్రీచందనం అరగదీత కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. ఏడాది పొడవునా స్వామివారి పైపూతగా ఉండే పన్నెండు మణుగుల (500 కిలోలు) శ్రీచందనాన్ని నాలుగు విడతలుగా సమర్పిస్తారు. తొలివిడత చందనోత్సవం రోజున, రెండో విడత వైశాఖ పౌర్ణమిన మూడు మణుగుల చొప్పున సమర్పిస్తారు. ఆలయ బేడా మండపంలోని 15 ప్రత్యేక శిలలను పవిత్ర జలాలతో శుభ్ర పరిచి సిద్ధం చేశారు.